RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -262 పేజీలు - 08 వెల - 04/- ఆదివారం 27 జూలై 2025

## ఏపీకి పెట్టుబడుల రాబట్టడమే


# ప్రధాన లక్ష్యం

### సింగపూర్ వెళుతున్నాం: సీఎం చంద్రబాబు

**5 రోజుల పాటు సీఎం చంద్రబాబు బృందం పర్యటన**

**సింగపూర్ ను అత్యంత విలువైన భాగస్వామిగా పేర్కొన్న చంద్రబాబు**

**బ్రాండ్ ఏపీని ప్రోత్సహించడానికి ఈ పర్యటన ఉపయోగపడుతుందని ఆశాభావం**



అమరావతి,**జూలై26ఆంధ్ర ప్రగతి**
ఏపీకి పెట్టుబడుల రాబట్టడమే ప్రధాన లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం నేడు సింగపూర్ వెళుతోంది. ఈ పర్యటన ఐదు రోజుల పాటు సాగనుంది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందించారు. ఈ రాత్రికి సింగపూర్ వెళుతున్నామని వెల్లడించారు. అభివృద్ధిలో తమకు అత్యంత విలువైన భాగస్వామి, శక్తిమంతమైన తెలుగు సమాజానికి నెలవుగా ఉన్న దేశం సింగపూర్ అని కొనియాడారు.
"రేపు సింగపూర్ మంత్రులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, తెలుగు డయాస్పొరా సభ్యులను కలవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో సింగపూర్ ఒక కీలక భాగస్వామిగా ఉంది. ఆసియాలో అత్యంత అభివృద్ధి చెందినమిగతాది 2లో...

## తప్పనిసరి మానసిక

# కౌన్సెలింగ్..!

**విద్యార్థుల ఆత్మహత్యలపై కదిలిపోయిన సుప్రీంకోర్టు..**


**నివారణకు సంచలన మార్గదర్శకాలు**

**దేశంలోని ప్రతి 100 ఆత్మహత్యలలో 8 మంది విద్యార్థులు**

**ఆత్మహత్యల నివారణకు 15 సమగ్ర మార్గదర్శకాలు విడుదల చేసిన సుప్రీంకోర్టు**

**ఎన్‌సీఆర్బీ 2022 డేటా ఆధారంగా జారీ**

**విశాఖపట్నంలో 'నీట్' విద్యార్థి ఆత్మహత్యపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశం**



అమరావతి,**జూలై26ఆంధ్ర ప్రగతి**
దేశంలోని విద్యా సంస్థల్లో ఆందోళనకరంగా పెరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలను అరికట్టేందుకు సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, మద్దతు అందించేందుకు ఉద్దేశించిన 15 సమగ్ర మిగతాది 2లో...

## సిద్ధాంతాల స్థానంలో

## 'స్విగ్గీ పాలిటిక్స్'



**ప్రమాదంలో ప్రజాస్వామ్యం**

**విద్యార్థి రాజకీయాలను ప్రోత్సహించాలి**

**తెలంగాణ ఏర్పాటులో జైపాల్‌రెడ్డి పాత్ర కీలకం**

**: డెమోక్రసీ అవార్డు వేడుకలో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్**జూలై26ఆంధ్ర ప్రగతి**
దేశ రాజకీయాల్లో సైద్ధాంతికపరమైన అంశాలు కాకుండా మేనేజ్‌మెంట్ రాజకీయాలు ముందుకొచ్చాయని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. ఏ పార్టీకైనా ఆయువు పట్టుగా ఉన్న కార్యకర్తల స్థానంలో వాలంటీర్ వ్యవస్థ వస్తోందనీ, ఇది దేశ భవిష్యత్‌కు పెను ప్రమాదమని హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని హెూటల్ తాజ్ కృష్ణలో ఇప్ఫాకారు, క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో 'జైపాల్ రెడ్డి డెమోక్రసీ అవార్డు' ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి ప్రముఖ ఆర్థిక నిపుణులు, విశ్లేషకులు మోహన్ గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమోక్రసీ తొలి అవార్డును అందచేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ సిద్ధాంతపరమైన రాజకీయాలు కాకుండా ఎవరెంత వేగంగా డెలివరీ చేస్తారన్న 'స్విగ్గీ పాలిటిక్స్' తెరమీదకొచ్చాయనీ, ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకర పరిణామమని ఆందోళన వ్యక్తం చేశారుమిగతాది 2లో...

# గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతి ప్రమాణం

### హాజరైన లోకేశ్ పలువురు టిడిపి నేతలు



పనాజి,**జూలై26 (రిపబ్లిక్ న్యూస్):**
గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఉదయం 11.30 గంటలకు రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాల్‌లో అశోక్ గజపతిరాజుతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎపి మంత్రులు నారా లోకేష్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు- పలువురు టిడిపి ఎంపీలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం నేపథ్యంలో అశోక్ గజపతి రాజు తన కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం ఉదయమే గోవాకు చేరుకున్నారు.మిగతాది 2లో...

## ఆందోళనకరంగా ఎపి ఆర్థిక పరిస్థితి

**కాగ్ నివేదికను ప్రస్తావిస్తూ ఎక్స్‌లో వైఎస్ జగన్ పోస్ట్**


2లో.

## రహదారులు.. రక్తసిక్తం




2లో.

**చౌటుప్పల్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం**

**లారీని ఢీకొట్టిన కారు.. ఇద్దరు డీఎస్పీలు మృతి**

**ఇంటెలిజెన్స్ వింగ్ లో పనిచేస్తున్నట్లు గుర్తింపు**

**ముఖ్యమంత్రి చంద్రబాబు సంతాపం**

**షాదగర్ లో బైకును ఢీకొన్నట్యాంకర్**

**స్పాట్ లోనే తండ్రి, కుమార్తె దుర్మరణం**

# వారి లెక్కలు తేలుస్తాం

**రేవంత్ కట్టుబానిసలుగా పోలీసులు**

**వారు గడ్డి తింటున్నారా..అన్నం తింటున్నారా**

**మా ప్రభుత్వం రాగానే వారి లెక్కలు తేలుస్తాం**

**బిఆర్ఎస్వీ సభలో కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు**



హైదరాబాద్,**జూలై26ఆంధ్ర ప్రగతి** :తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఘోరంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఎవరు సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. పోలీసుల మెడకాయపైన తలకాయ ఉన్న పనే చేస్తున్నారా అని నిలదీశారు. పోలీసులు అన్నం తింటున్నారా? గడ్డి తింటున్నారా? అని ప్రశ్నించారు.మిగతాది 2లో...

# పురుషులకూ

## గర్భనిరోధక మాత్రలు

**పురుషులకు గర్భనిరోధకంలో కొత్త శకానికి నాంది**

గర్భనిరోధక మాత్ర వైసీటీ 529..
మొదటి మానవ పరీక్షలో సంచలన విజయం!
హార్మోన్లపై ఎలాంటి ప్రభావం చూపకుండానే
స్పెర్మ్ ఉత్పత్తిని నిలిపివేసిన మాత్ర
వాడటం ఆపేశాక యథావిధిగా స్పెర్మ్ ఉత్పత్తి


2లో.

## అత్యంత విశ్వసనీయ నేతగా

# ప్రధాని మోదీ

**'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ గ్లోబల్ లీడర్ సర్వే**

**ఈ సర్వేలో అత్యంత విశ్వసనీయ నేతగా మోదీకి అగ్రస్థానం**

**మోదీకి దాదాపు 75 శాతం మంది మద్దతు**

**దక్షిణ కొరియాకు చెందిన లీ జే-మ్యుంగ్ కు రెండో స్థానం**


2లో.

# తప్పనిసరి మానసిక కౌన్సెలింగ్..!

**అమరావతి,జూలై26ఆంధ్ర ప్రగతి**
మార్గదర్శకాలను సర్వోన్నత న్యాయస్థానం తాజాగా జారీ చేసింది. ఈ మార్గదర్శకాలు స్కూళ్లు, కళాశాలలు, కోచింగ్ సెంటర్లు, విశ్వవిద్యాలయాలు, శిక్షణ అకాడమీలు, హాస్టళ్లు సహా అన్ని విద్యా సంస్థలకూ వర్తిస్తాయి. విద్యా ఒత్తిడి, పరీక్షల భయం, సంస్థాగత మద్దతు లోపం వల్లే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని కోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.
తప్పనిసరి మానసిక ఆరోగ్య కౌన్సెలింగ్
"విద్యా సంస్థల్లో తప్పనిసరి మానసిక ఆరోగ్య కౌన్సెలింగ్, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలు, నియంత్రణ పర్యవేక్షణ ఏర్పాటు చేయాలి" అని సుప్రీంకోర్టులోని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా బెంచ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా "పరీక్షల సమయంలో, విద్యా సంవత్సరం మార్పు సమయంలో చిన్న బ్యాచ్‌లకు ప్రత్యేక కౌన్సెలర్లు లేదా మెంటార్లను నియమించాలి. వారు గోప్యంగా మద్దతును అందించాలి" అని కోర్టు ఉద్ఘాటించింది.

**కీలక మార్గదర్శకాల వివరాలు:**

**సుప్రీంకోర్టు జారీ చేసిన 15 మార్గదర్శకాలలో ముఖ్యమైనవి:**

మానసిక ఆరోగ్య శిక్షణ: బోధన, బోధనేతర సిబ్బంది అందరూ సంవత్సరానికి రెండుసార్లు తప్పనిసరి మానసిక ఆరోగ్య శిక్షణ పొందాలి. ఈ శిక్షణలో మానసిక సహాయం, ఒత్తిడి సంకేతాల గుర్తింపు, స్వీయ-హాని సందర్భాల్లో స్పందన, సరైన సహాయానికి రిఫరల్ ప్రక్రియలపై దృష్టి ఉంటుంది.
వివక్ష రహిత విధానం: విద్యార్థులతో సున్నితంగా,




సమగ్రంగా వ్యవహరించేలా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి.
ఫిర్యాదుల కమిటీ: లైంగిక వేధింపులు, ర్యాగింగ్, ఇతర ఫిర్యాదులను పరిష్కరించేందుకు అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలి. బాధిత విద్యార్థులకు తక్షణమే మానసిక-సామాజిక మద్దతు అందించాలి.
**సెన్సిటైజేషన్ కార్యక్రమాలు:** తల్లిదండ్రులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, విద్యార్థులకు మానసిక ఆరోగ్య సాక్షరత, భావోద్వేగ నియంత్రణ, జీవన నైపుణ్యాలను విద్యా కార్యకలాపాల్లో భాగంగా చేర్చాలి.
సూసైడ్ హెల్ప్‌లైన్: టెలి-మానస్ వంటి జాతీయ సూసైడ్ హెల్ప్‌లైన్ నంబర్లను హాస్టళ్లు, తరగతి గదులు, సాధారణ ప్రాంతాలు, వెబ్‌సైట్లలో పెద్ద అక్షరాలతో స్పష్టంగా ప్రదర్శించాలి.
వెల్‌నెస్ రికార్డులు: విద్యార్థుల మానసిక ఆరోగ్య రికార్డులను అత్యంత గోప్యంగా నిర్వహించాలి.

**ఎన్‌సీఆర్బీ డేటా ఆధారంగా..**

ఈ మార్గదర్శకాలు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్బీ) 2022 డేటా ఆధారంగా జారీ చేయబడ్డాయి. 2022లో దేశవ్యాప్తంగా నమోదైన 1,70,924 ఆత్మహత్యలలో 13,044 విద్యార్థులవి. అంటే ప్రతి 100 ఆత్మహత్యలలో 8 మంది విద్యార్థులు ఉన్నారని ఎన్సీఆర్బీ నివేదించింది. 2001లో ఈ సంఖ్య 5,425గా ఉండగా, 2022లో 2,248 మంది విద్యార్థులు పరీక్షలలో విఫలమైన కారణంగా ఆత్మహత్య చేసుకున్నారు. ఈ గణాంకాలు విద్యా సంస్థల్లో ఉన్న సిస్టమాటిక్ లోపాలను స్పష్టంగా సూచిస్తున్నాయని కోర్టు పేర్కొంది.

**ఆంధ్రప్రదేశ్ కేసు నేపథ్యం**

ఈ చారిత్రాత్మక తీర్పు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో 'నీట్'కు సిద్ధమవుతున్న 17 ఏళ్ల విద్యార్థిని 2023 జూలై 14న ఆత్మహత్య చేసుకున్న కేసు సందర్భంగా వెలువడింది. ఆమె తండ్రి సీబీఐ దర్యాప్తు కోరగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2024 ఫిబ్రవరి 14న ఆ దరఖాస్తును తిరస్కరించింది. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన తండ్రి ఫిర్యాదుతో కోర్టు ఇప్పుడు సీబీఐ దర్యాప్తుకు ఆదేశించింది.
సుప్రీంకోర్టు రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 , 141 ప్రకారం ఈ మార్గదర్శకాలను జారీ చేసింది. పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభలు తగిన చట్టం రూపొందించే వరకు ఇవి చట్టంగా అమలులో ఉంటాయి. ఈ మార్గదర్శకాలు, సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ రవీంద్ర ఎస్ భట్ నేతృత్వంలోని విద్యార్థుల మానసిక ఆరోగ్య జాతీయ టాస్క్ ఫోర్స్ పనిని మరింత బలపరుస్తాయని కోర్టు తెలిపింది.

# రహదారులు.. రక్తసిక్తం

**హైదరాబాద్, ,జూలై26ఆంధ్ర ప్రగతి**
తెలంగాణలో శనివారంవేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లోన లుగురు మరణించారు. ఇందులో ఇద్దరు పోలీసు శాఖకు చెందిన డీఎస్పీలు ఉండడం విశేషం. కాగా, జిల్లా అడిషన ల్ ఎస్పీతో సహా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.. యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం ఖైతాపురం దగ్గర జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డీఎస్పీలు మృతి చెందారు. విజయవాడ వైపు వెళ్తున్న లారీని కారు ఢీకొట్టడంతో ఏపీకి చెందిన ఇద్దరు డీఎస్పీలు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం.. పోలీసు అధికారులు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి ముందున్న డివైడర్ ను ఢీకొట్టి ఎదురుగా వస్తున్న లారీని బలంగా గుద్దుకుంది. వాహనం ఏపీ నుంచి హైదరాబాద్కు వెళు తుండగా ఈ ఘటన జరిగింది. మృతులను ఏపీ డీఎస్పీలు అయిన శాంతారావు, మేక చక్రధర్ గుర్తించారు. వీరిద్దరూ ఇంటెలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్లో డ్యూటీ డ్యూ చేస్తున్నారు. కాగా, ప్రమాదంలో మరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్కు తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవర్ నర్సింగరావు పరిస్థితి విషమంగా ఉంది. వారిని సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు
ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు.

**డీఎస్పీల మృతిపై నారా లోకేష్ దిగ్భ్రాంతి..**

డీఎస్పీల మృతిపై మంత్రి నారా లోకేష్ దిగ్భ్రాంతికి గుర య్యారు. విధుల్లో భాగంగా విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకోవడం బాధాకరమన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని పేర్కొన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.. ఏపీ హోంమంత్రి అనిత మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు.. వారికి అండగా ఉంటామని ప్రకటించారు.

**తండ్రి, కుమార్తెను బలితీసుకున్న ట్యాంకర్..**



రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణ కేంద్రంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి కుమార్తె మృతి చెందారు. పట్టణానికి చెందిన మచ్చేందర్ (48), కూతురు మైత్రి (20) వర్ధమాన్ ఇంజినీరింగ్ కాలేజీలో చదువు తోంది. అయితే.. వర్షం పడుతుండటంతో కూతురుని బస్టాప్ వద్ద దింపేందుకు బైక్ పై వెళ్తున్నాడు. ఈ క్రమంలోనే రోడ్డు క్రాస్ చేస్తుండగా వారి బైక్ను ఓ ట్యాంకర్ అతివేగంతో ఢీకొట్టింది. ఈ ఘటనలో మచ్చేందర్, మైత్రికి తీవ్ర గాయాలు అయ్యాయి. అక్కడిక క్కడే ప్రాణాలు కోల్పోయారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్యాంకర్ డ్రైవర్ను అదుపులోకి తీసుకుని ట్రాఫిక్ క్లియర్ చేశారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**సీఎం చంద్రబాబు సంతాపం ..**

యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం బైతాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇంటె లిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్ లో పని చేస్తున్న ఇద్దరు డీఎస్పీలు చక్రధరరావు, శాంతారావు మర ణించడం దురదృష్టకరం. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తు న్నాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నా అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిం చాలని ఆదేశాలు జారీ చేశారు.

# పురుషులకూ గర్భనిరోధక మాత్రలు

**అమరావతి,జూలై26ఆంధ్ర ప్రగతి**
పురుషులకు గర్భనిరోధకంలో నవ శకానికి నాంది పలికే విధంగా ప్రయోగాత్మక గర్భనిరోధక మాత్ర వైసీటీ-529 మొదటి మానవ సురక్షిత పరీక్షలో విజయవంతంగా ఉత్తీర్ణత సాధించింది. ఈ సంచలన మాత్ర హార్మోన్లపై ఎలాంటి ప్రభావం చూపకుండానే స్పెర్మ్ ఉత్పత్తిని తాత్కాలికంగా నిలిపివేస్తుంది. ఇది జంటలు గర్భనిరోధక బాధ్యతను సమానంగా పంచుకునే అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తుంది.

**YCT-529 ఎలా పనిచేస్తుంది?**

యువర్‌చాయిస్ థెరప్యూటిక్స్ అభివృద్ధి చేసిన వైసీటీ-529, సంప్రదాయ హార్మోనల్ గర్భనిరోధక మాత్రలకు పూర్తిగా భిన్నమైనది. ఇది పురుషుల టెస్టోస్టెరాన్ స్థాయిలను ఏ మాత్రం మార్చకుండానే స్పెర్మ్ ఉత్పత్తిని తాత్కాలికంగా ఆపేస్తుంది. ఈ మాత్ర రెటినాయిక్ యాసిడ్ రిసెప్టర్ ఆల్ఫా (ఆర్ఏఆర్-ఆల్ఫా) అనే ప్రోటీన్‌ను నిరోధించడం ద్వారా పనిచేస్తుంది. ఈ ప్రోటీన్ స్పెర్మ్ ఉత్పత్తి ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రారంభ అధ్యయనాల ప్రకారం ఔషధం తీసుకోవడం ఆపిన తర్వాత పురుషులు తమ సంతానోత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిగా తిరిగి పొందుతారు. ఇది పురుషుల గర్భనిరోధకంలో ఒక విప్లవాత్మక మార్పు.

**99 శాతం ప్రభావం.. దుష్ప్రభావాలు నిల్**

ఎలుకలపై పరీక్షలు: ఎలుకలపై జరిపిన పరీక్షల్లో, వైసీటీ-529 కేవలం నాలుగు వారాల్లోనే స్పెర్మ్ ఉత్పత్తిని గణనీయంగా తగ్గించి, 99 శాతం గర్భాలను నిరోధించడంలో విజయవంతమైంది. ఔషధం తీసుకున్న ఎలుకలు ఆడ ఎలుకలతో సంపర్కంలో ఉన్నప్పుడు గర్భం దాదాపు పూర్తిగా నివారించబడింది.
ప్రైమేట్‌లపై పరీక్షలు: నాన్-హ్యూమన్ ప్రైమేట్‌లపై జరిపిన పరీక్షల్లో, ఔషధం వాడకం ప్రారంభించిన రెండు వారాల్లోనే స్పెర్మ్ సంఖ్య తగ్గింది.
సంతానోత్పత్తి పునరుద్ధరణ: ఎలుకలు ఆరు వారాల్లో, ప్రైమేట్‌లు 10-15 వారాల్లో ఔషధం ఆపిన తర్వాత తమ సంతానోత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిగా తిరిగి పొందాయి. ఈ ప్రీక్లినికల్ పరీక్షల్లో ఎలాంటి దుష్ప్రభావాలు కూడా కనిపించలేదు.

**మొదటి మానవ పరీక్ష (ఫేజ్ 1ఎ) ఫలితాలు**

మొదటి దశ (ఫేజ్ 1ఎ) క్లినికల్ ట్రయల్‌లో 16 మంది ఆరోగ్యవంతమైన పురుషులు (32-59 సంవత్సరాల వయస్సు) పాల్గొన్నారు. వీరంతా గతంలో వాసెక్టమీ (స్పెర్మ్‌ను రవాణా చేసే నాళాలను కత్తిరించే శస్త్రచికిత్స) చేయించుకున్నవారు. ఔషధం శాశ్వతంగా సంతానోత్పత్తిని ప్రభావితం చేసే అవకాశాన్ని తొలగించడానికి ఈ జాగ్రత్త తీసుకున్నారు.పరీక్షలో పాల్గొన్నవారు 10, 30, 90, లేదా 180 మిల్లీ గ్రామ్‌ల డోస్‌లలో వైసీటీ-529 లేదా ప్లాసిబో (నకిలీ ఔషధం) తీసుకున్నారు. కొంతమంది ఉపవాసం తర్వాత, మరికొంతమంది అధిక కొవ్వు, అధిక కేలరీల ఆహారం తీసుకున్న తర్వాత 30 మిల్లీగ్రాముల డోస్ తీసుకున్నారు. ఫలితంగా, ఔషధం శరీరంలో వేగంగా గ్రహించబడి, రెండు నుంచి మూడు రోజుల్లో దాని స్థాయిలు సగానికి తగ్గాయి. ఇది రోజుకు ఒకసారి తీసుకోవడానికి అనుకూలమైన ఫలితం. మరీ ముఖ్యంగా హృదయ స్పందన రేటు, హార్మోన్ స్థాయిలు, వాపు, లైంగిక ఆసక్తి, లేదా మానసిక స్థితిపై ఎలాంటి ప్రతికూల ప్రభావాలు కనిపించలేదు.

**హార్మోనల్ గర్భనిరోధకాలతో పోలిస్తే మెరుగైన ఎంపిక**

సంప్రదాయ హార్మోనల్ గర్భనిరోధకాలు మానసిక స్థితిలో మార్పులు, లైంగిక ఆసక్తి తగ్గడం, బరువు పెరగడం, లేదా మొటిమలు వంటి దుష్ప్రభావాలను కలిగిస్తాయి. వైసీటీ-529 మాత్రం హార్మోన్లపై ప్రభావం చూపకపోవడం వల్ల ఈ సమస్యలను సమర్థవంతంగా నివారిస్తుంది. ఇది పురుషులకు గర్భనిరోధకంలో ఆకర్షణీయమైన, సురక్షితమైన ఎంపికగా మారుతుంది.

**తదుపరి దశలు.. సామాజిక ప్రభావం**

ఈ మొదటి ట్రయల్ సురక్షిత ఫలితాలు ఇవ్వడంతో ప్రస్తుతం 28 రోజులు, 90 రోజుల పాటు వైసీటీ-529ను తీసుకునే 50 మంది పురుషులతో రెండవ దశ (ఫేజ్ 1బీ/2ఎ) ట్రయల్ కొనసాగుతోంది. ఈ ట్రయల్ స్పెర్మ్ సంఖ్యపై ప్రభావాన్ని, దీర్ఘకాలిక సురక్షితతను అంచనా వేస్తుంది. ఔషధం పూర్తి సమర్థతను నిర్ధారించడానికి మరిన్ని విస్తృత అధ్యయనాలు అవసరం, కానీ ప్రస్తుత ప్రారంభ ఫలితాలు అత్యంత ఆశాజనకంగా ఉన్నాయి.
ప్రపంచవ్యాప్తంగా దాదాపు సగం గర్భాలు అనుకోకుండా సంభవిస్తున్నాయని, పురుషులకు ప్రస్తుతం కండోమ్‌లు లేదా వాసెక్టమీ మాత్రమే ఎంపికలుగా ఉన్నాయని నివేదికలు చెబుతున్నాయి. వైసీటీ-529 వంటి హార్మోన్-రహిత, తిరగబడే గర్భనిరోధకం జంటలకు గర్భనిరోధక బాధ్యతను సమానంగా పంచుకునే అవకాశాన్ని అందిస్తూ, మహిళలపై ఉన్న గర్భనిరోధక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.

# గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతి ప్రమాణం

(మొదటి పేజి తరువాయి)

ఆయన వెంట కుమార్తె స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి, భార్య సునీలాగజపతి, ఇతర కుటుంబ సభ్యులు వెళ్లారు. అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారానికి జిల్లాలో ఉన్న అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో గోవాకు తరలి వెళ్లారు. గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారంలో పాల్గొనేందుఉ టిడిపి శ్రేణులు కూడా హాజరయ్యారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్,




మంత్రివర్గ సభ్యులు, ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ మంత్రులు నారా లోకేశ్, సంధ్యారాణి, తెలుగుదేశం ఎంపీలు, ఏపీ బీజేపీ అధ్యక్షుడు, నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణస్వీకారం అనంతరం అశోక్ గజపతిరాజును గోవా అధికారులు పరిచయం చేసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ స్వయంగా పరిచయం చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్.. గజపతిరాజుకు బొకే ఇచ్చి.. శాలువా కప్పి సన్మానించారు.

# అత్యంత విశ్వసనీయ నేతగా మోదీ

## 'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ గ్లోబల్ లీడర్ సర్వే




ప్రధాని నరేంద్ర మోదీకి మరో అరుదైన గుర్తింపు లభించింది. ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయ నేతగా ఆయన నిలిచారు. 'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ గ్లోబల్ లీడర్ సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో భారతీయులతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది విశ్వసించే నేతగా ప్రధాని మోదీ మొదటిస్థానంలో నిలిచారు. దాదాపు 75 శాతం మంది మద్దతుతో అత్యంత విశ్వసనీయత కలిగిన నాయకుడిగా మోదీ ప్రపంచ జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ఈ విషయాన్ని బీజేపీ నేత అమిత్ మాలవీయ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడిస్తూ హర్షం వ్యక్తం చేశారు. "కోట్లకు పైగా భారతీయులచే ప్రేమించబడ్డ, ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిచే గౌరవించబడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరోసారి మార్నింగ్ కన్సల్ట్ గ్లోబల్ లీడర్ అప్రూవల్ ట్రాకర్‌లో అగ్రస్థానంలో నిలిచారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక రేటింగ్ పొందిన, అత్యంత విశ్వసనీయ నాయకుడు. బలమైన నాయకత్వం, ప్రపంచ గౌరవం, భారత్ సురక్షితమైన చేతుల్లో ఉంది" అని ఆయన రాసుకొచ్చారు.ఇక, ఈ జాబితాలో దక్షిణ కొరియాకు చెందిన లీ జే-మ్యుంగ్ 59 శాతం మంది మద్దతుతో రెండో స్థానంలో ఉన్నారు. ఆ తర్వాత అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలే (57 శాతం), కెనడా ప్రధాని మార్క్ కార్నీ (56 శాతం) తర్వాతి స్థానాల్లో నిలిచారు. కాగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 44 శాతంతో ఎనిమిదో స్థానంలో ఉన్నారు.

# ఏపీకి పెట్టుబడుల రాబట్టడమే ప్రధాన లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా, దార్శనిక దేశంగా సింగపూర్ వర్ధిల్లుతోంది. లోతైన సహకారం దిశగా విలువైన అవకాశాలను అందిస్తుంది. మా విశ్వసనీయ భాగస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి, అంతర్జాతీయ వేదికపై బ్రాండ్ ఏపీని ప్రోత్సహించడానికి, నూతన ప్రగతిశీల విధానాలను చాటిచెప్పడానికి ఈ పర్యటన ఉపయోగపడుతుందని భావిస్తున్నాం. అంతేకాదు, సమ్మిళిత వృద్ధి దిశగా శాశ్వత సహకారాలను నెలకొల్పేందుకు ఇదొక అవకాశం" అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.కాగా, సింగపూర్ పర్యటనకు సీఎం చంద్రబాబుతో పాటు మంత్రులు నారా లోకేశ్, నారాయణ, టీజీ భరత్, ఉన్నతాధికారులు కూడా వెళుతున్నారు.

# ఆందోళనకరంగా ఎపి ఆర్థిక పరిస్థితి

## కాగ్ నివేదికను ప్రస్తావిస్తూ ఎక్స్‌లో వైఎస్ జగన్ పోస్ట్

**అమరావతి,జూలై26ఆంధ్ర ప్రగతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై మాజీ సీఎం వైఎస్ జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదాయాలు లేకపోగా, శరవేగంగా అప్పులు పెరగటంపై జగన్ ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా కాగ్ నివేదికను తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. ప్రభుత్వ విధానాలతో రాష్ట్రం మరింత అప్పుల్లో కూరుకుపోయింది.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలోనే రాష్ట్రంపై తీవ్రమైన ఆర్థిక ఒత్తిడి ఏర్పడింది.. ఈ విషయాన్ని కాగ్ తన నివేదికలోనే స్పష్టం చేసింది.. రాష్ట్రంలో ఆర్థిక స్థిరత్వం, నిర్వహణ సరిగా లేనేలేదు.. రాష్ట్ర విభజనతో మొదలైన సమస్య మరింత తీవ్రరూపం దాల్చింది అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఇక, దీనికి తోడు రాష్ట్రంలో అవినీతి విపరీతంగా పెరిగిపోయింది అని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్. ఖజానాకు రావాల్సిన ఆదాయం రాకుండా పోతోంది.. పన్ను ఆదాయం, పన్నేతర ఆదాయాలు పేలవంగా ఉన్నాయి.. కొన్ని శాఖల్లోనైతే అత్యంత అధ్వాన్నమైన వృద్ధిరేటు- కనిపించింది.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి మూడు నెలల్లో ఏ÷ు ఆదాయాలు, అమ్మకపు పన్ను ఆదాయాలు గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో రాష్ట్ర సొంత ఆదాయాలు కేవలం 3.47 శాతం మాత్రమే పెరిగాయి.. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే ఆదాయాలతో సహా మొత్తం ఆదాయాలు 6.14శాతం మాత్రమే పెరిగింది.. అప్పులు మాత్రం ఈ ఆర్థిక సంవత్సరం మొదటి మూడు నెలల్లో ఏకంగా 15.61శాం వేగంతో పెరిగాయని వైఎస్ జగన్ తెలిపారు.

# సిద్ధాంతాల స్థానంలో 'స్విగ్గీ పాలిటిక్స్'

(మొదటి పేజి తరువాయి)

. కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి లేకపోతే తెలంగాణ ఏర్పాటయ్యేది కాదని తెలిపారు. లోక్‌సభలో చర్చ లేకుండానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు ఆమోదం పొందడం వెనుక ఆయన కృషి ఉందంటూ స్వయంగా సోనియాగాంధీ తనతో ఒక సందర్భంగా చెప్పారని రేవంత్ గుర్తు చేశారు. దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాలంటూ ఆయన ఎన్నో ప్రయత్నాలు చేశారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆయన పాత్ర లేకపోతే కొత్త రాష్ట్రం వచ్చేది కాదన్నారు.కాంగ్రెస్‌ను వీడినా, తిరిగి కాంగ్రెస్‌లో చేరినా సైద్ధాంతిక విభేదాలే తప్ప, పదవుల కోసం ఆయన పార్టీలు మారలేదని స్పష్టం చేశారు. యూనివర్సిటీల్లో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. ప్రతిపక్షాల సహేతుకమైన సూచనలను అధికార పక్షం పరిగణనలోకి తీసుకోవడంతో ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందంటూ జైపాల్‌రెడ్డి చెప్పేవారని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తితోనే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవర్నీ సస్పెండ్ చేయలేదని తెలిపారు. దేశ రాజకీయాల్లో జైపాల్‌రెడ్డి ఒక నిలువెత్తు శిఖరమని చెప్పారు. పీవీ, జైపాల్ రెడ్డి వంటి మహనీయుల స్ఫూర్తి తెలంగాణ రాజకీయాల్లో ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థి నాయకుడిగా, నాలుగుసార్లు శాసనసభ్యుడిగా, ఐదు సార్లు లోక్‌సభ సభ్యుడిగా, రెండు సార్లు రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా వివిధ హౌదాల్లో జైపాల్‌రెడ్డి పనిచేశారని గుర్తు చేశారు. 1969లో తొలిసారి కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని తెలిపారు. పెట్రోలియం శాఖ నిర్వహిస్తున్న సమయంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. సమాచార శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ప్రసార భారతి చట్టాన్ని దేశానికి అందించారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర ప్రాధాన్యతను గుర్తించి ఒక చట్టాన్ని తీసుకొచ్చారని చెప్పారు. పార్లమెంట్‌లో రాణించిన ఎంతో మంది గొప్ప మేధావులతో ఆయనకు ఏనాడూ వ్యక్తిగత వైరం లేదని స్పష్టం చేశారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా దేశ రాజకీయాల్లో బలమైన ముద్ర వేసిన నేత జైపాల్‌రెడ్డి అని కొనియాడారు. చివరి శ్వాస వరకు ప్రజాసమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారన్నారు. పరిపాలనలో తీసుకురావాల్సిన మార్పులపై ఆయన ఎక్కువగా ఆలోచించేవారని గుర్తు చేశారు.

# వారి లెక్కలు తేలుస్తాం

(మొదటి పేజి తరువాయి)

తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టుబానిసలుగా పనిచేస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణ పోలీసులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ ప్రసంగించారు. అధికారం శాశ్వతం కాదని.. రేవంత్ బానిసలుగా పని చేస్తున్న ఒక్కో పోలీసు పేరు రాసి పెట్టుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకి పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని లెక్కలు వడ్డీతో సహా కలిపి చెల్లిస్తామని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. తెలంగాణ నీటి వాట మనకి ఇచ్చిన తర్వాత ఎవరూ ఏ ప్రాజెక్ట్ కట్టుకున్నా మనకి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్ట్ కడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. పోస్ట్ కార్డు, ఆన్‌లైన్ పిటిషన్ ద్వారా మన డిమాండ్ తెలియ చేద్దామని అన్నారు. అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాయని.. తాము కూడా ట్యాపింగ్ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారని గుర్తుచేశారు. అధికారులు ట్యాపింగ్ చేస్తే చేయొచ్చని రేవంత్‌రెడ్డి అన్నారని చెప్పారు. రేవంత్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే అధికారుల తప్పా? అని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే కేసీఆర్, కేటీ-ఆర్‌లది తప్పా? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే... రేవంత్‌రెడ్డి ఓట్లప్పుడు ఇస్తున్నారని విమర్శించారు. మనకి సోషల్ మీడియా సపోర్ట్ తప్పా.. ఏ మీడియా సపోర్ట్ లేదని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో మన తడాఖా చూపెట్టాలని మాజీ మంత్రి కేటీ-ఆర్ సూచించారు.అలాగే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల తీరుపై వర్కింగ్ కేటీఆర్ మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులను ఉద్దేశించి అన్నారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక మిత్తితో సహా జవాబు చెబతామని హెచ్చరించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్టయి పోలీస్ స్టేషన్‌లో ఉంటే ఆయనింటికి పోలీసులు వెళ్లారని కేటీఆర్ తెలిపారు. గెల్లు భార్య ఫోన్ ఇవ్వనని చెప్పినందుకు ఆమెపై అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టారని మండిపడ్డారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# పట్టు పరిశ్రమ శాఖ - సమాచార హక్కు చట్టం -2005 పైన అవగాహన సదస్సు.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 26:** నంద్యాల జిల్లా పట్టు పరిశ్రమ శాఖ వారి కార్యాలయం నందు డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్, ఏ. పి గుంటూరు గారి ఆదేశాల మేరకు సమాచారం హక్కు చట్టం - 2005 పైన లాయర్ శ్రీ .అడిగ శ్రీధర్ అవగాహన సదస్సు నందు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి శ్రీ. కె . నగేష్ జిల్లా పట్టు పరిశ్రమ అధికారి,నంద్యాల %డ% సహాయ సంచాలకులు,ఆత్మకూరు వారు హాజరు అయ్యారు.ఈ కార్యక్రమంలో లాయర్ శ్రీధర్ విపులంగా సమాచార హక్కు చట్టం లోని అన్ని అంశాలను,ప్రభుత్వ ఉద్యోగులకు దాని ప్రాధాన్యత ,అందులోని సెక్షన్స్ మరియు ప్రభుత్వ ఉద్యోగిని సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన సమాచారం ఎలా ఇవ్వాలి,ఏమేమి ఇవ్వాలి, సి సి ఏ రూల్స్ మరియు ఇంకా ఎన్నో నూతన చట్టాలు గురించిన అంశాలను ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించడం జరిగినది.అలానే జిల్లా పట్టు పరిశ్రమ అధికారి మాట్లాడుతూ సంచాలకుల వారి ఆదేశాల మేరకు పట్టు పరిశ్రమ శాఖలో తప్పని సరిగా సమాచార హక్కు చట్టం అమలు చేస్తూ సకాలం లో సమాచారం అందించాలని అన్నారు. ఈ అవగాహన సదస్సులో పట్టు పరిశ్రమ శాఖ అధికారులు,నంద్యాల పట్టు పరిశ్రమ శాఖ సిబ్బంది సుమారుగా 50 మంది పాల్గొన్నారు.

కూటమి పాలనలో పేదల ప్రజల జీవితాల్లో వెలుగులు.

# అభివృద్ధిని సంక్షేమాన్ని అడ్డుకునేందుకు జగన్ కుతంత్రలు.

**- టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 26:**సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నంద్యాల టౌన్ 32 వార్డ్ ఉడుమాల్పురం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు. అనంతరం నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు సాధించిన ప్రగతిని వివరించారు. అనంతరం ప్రభుత్వ పనితీరును మై టిడిపి యాప్ నందు నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ జగన్ ఎన్ని కుతంత్రాలు చేసినా రాష్ట్రంలో అభివృద్ధిని ఆపలేరని, చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ అసమర్థ, అరాచక, అవినీతి పాలనకు ప్రజలు భీతి చెందారన్నారు. జగన్ పాలన నచ్చకే ప్రజలు వైసీపీని 11 సీట్లే కే పరిమితం చేశారని అయినా బుద్ధి రాలేదని మండిపడ్డారు. చంద్రబాబుగారి పాలనానుభవంతో రాష్ట్రానికి రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, రానున్న మూడేళ్లలో 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్ర గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్, డీఎస్సీ, త్వరలో మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం అమలు చేస్తున్నామన్నారు. జగన్ హయాంలో రాష్ట్రం ఆర్థిక పతనానికి గురైందనీఅన్నారు. ఇలాంటి వైసీపీ మళ్ళీ వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందదని ప్రజలే చెబుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉడుమాల్పురం టీడీపీ ఇంచార్జ్ కళ్యాణ్ కుమార్, లోకేశ్వర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జె నాగేంద్రుడు, కే సుధాకర్ రెడ్డి మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి లేకపోవడం వల్లనే.. గిరిజన విద్యార్థులుకు అస్వస్థత.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 26:**



నంద్యాల జిల్లాలోని పాణ్యం మండలంలో ఉన్నటువంటి గిరిజన బాలురు వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ జరగడం విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఇలా కావడానికి కారణం అయినటువంటి ప్రిన్సిపాల్ కృష్ణ నాయక్ నిర్లక్ష్యం వల్లనే విద్యార్థులకు ఫుడ్ జరిగింది. నంద్యాల జిల్లాలోని పాణ్యం నియోజవర్గంలో ఉన్నటువంటి బాలుర వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ కారణమైన ప్రిన్సిపాల్ కృష్ణ నాయక్ పై చర్యలు తీసుకోవాలని గిరిజన విద్యార్థి సమాఖ్య రాయలసీమ జనాల అధ్యక్షులు రవీంద్రనాయక్ డిమాండ్ చేశారు. గతంలో విద్యార్థులు వారి తల్లిదండ్రుల నుండి ఎంతో దూరం నుండి వచ్చి అక్కడ విద్య చదువుకోడానికి వస్తే విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యార్థులు తల్లిదండ్రులు పట్ల ఎటకారంగా మాట్లాడుతూ విద్యార్థులకు సరిగ్గైనటువంటి భోజనం అందించకుండా విద్యార్థులకు మోసం చేస్తూ ,ఇతను ఉద్యోగానికి సరిగ్గైన టైంలో వెళ్లకుండా వ్యక్తిగత సమస్యల మీద వెళ్లి విద్యార్థుల పట్ల ఎంతో నిర్లక్ష్యం వహిస్తున్నందుకు జిల్లా కలెక్టర్ కష్టమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న చిరంజీవిని పరామర్శించిన ఎంవిఆర్పీఎస్ నేతలు.

**ఆంధ్ర ప్రగతి అనంతపురం జూలై 26:**



ఇటీవల కల్యాణదుర్గం నియోజకవర్గంలో కుటుంబ సమేతంగా తన బంధువుల ఇంటికి ప్రయాణిస్తూ మార్గమధ్యలో జంతువులు తగలడంతో రోడ్ మీదనుండి గుంటలో ఎగిరిపడి తలకు తీవ్రగాయాలై అనంతపూర్ లోని సన్ రే హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న చింతకాయల చిరంజీవిని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన ఎంవిఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న,యూత్ రాష్ట్ర అధ్యక్షులు మానేరు నరసింహ,యూత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెల్డింగ్ వెంకటేశ్వర్లు,బహుజనయువసేన రాష్ట్ర అధ్యక్షులు హరి,ఎంవిఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు చంద్ర,రాష్ట్ర నాయకులు రమేష్,సీనియర్ నాయకులు బాచి శ్రీధర్ ,వాల్మీకి నాయకులు హరీష్, చీమల జయ,రాజగోపాల్ తదితరులుపులికొండన్న ద్వారా దాతల సహకారం 54,000,యువనేత హరీష్ ద్వారా దాతల సహాయం 25,000, హరి ద్వారా 1000మొత్తం 80,000 చిరంజీవి కుటుంబ సభ్యులకు అందివ్వటం జరిగింది.

# రాయలసీమ అభివృద్ధి చేయడమే బిజెపి ధ్యేయం.

**...రాయలసీమ సమస్యలను ప్రభుత్వాలు,పాలకులు పట్టించుకోలేదు.**

**...రాయలసీమలో సమస్యలు ప్రకటనలకే పరిమితం చేశారు.**

**...28 నా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి. ఎన్.మాధవ్ నంద్యాలకు రాక.**

**...స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుదాం.**

**... బిజెపి నాయకులు,కార్యకర్తలు శోభాయాత్రను విజయవంతం చేయండి.**

**బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 26:**
రాయలసీమ అభివృద్ధి చేయడమే బిజెపి ధ్యేయమని,గత ప్రభుత్వాలు,పాలకులు రాయలసీమ సమస్యలు పట్టించుకోలేదని బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు విమర్శించారు.నంద్యాల బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాయలసీమ అభివృద్ధి చేయడమే ధ్యేయంగా బిజెపి పార్టీ అడుగులు వేస్తుందని అన్నారు.గత ప్రభుత్వాలు,పాలకులు రాయలసీమలో ఎన్నో సమస్యలు ఉన్నా విస్మరించారన్నారు.రాయలసీమలో సమస్యలు పరిష్కరించకుండా కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యారన్నారు. బిజెపి రాష్ట్ర నూతన సారధి పి.వి. ఎన్.మాధవ్ అధ్యక్షులుగా అయిన తర్వాత మొట్టమొదటగా రాయలసీమను ఎన్నుకోవడం రాయలసీమ వాసుల అదృష్టం అన్నారు.రాయలసీమ టూరు నంద్యాల జిల్లాను ఎన్నుకోవడం ముఖ్య కారణం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ లో బూత్ స్థాయినుంచి బలోపేతం చేయడానికి ఎన్నుకున్నారన్నారు.కూటమి ప్రభుత్వంలో ఒప్పందంలో భాగంగా వచ్చే ఎంపీటీసీ, జెడ్పీటీసీ,మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికలు,లోకల్ బాడీ ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటేవిధంగా,పార్టీ కార్యకర్తల బలమైన నిర్మాణం,బలోపేతం చేయడమే లక్ష్యంగా చేయడమే ముఖ్య ఉద్దేశం అన్నారు.రాయలసీమకు అవసరమైన సమస్యలు గుర్తించడం,ఆ సమస్యలు గుర్తించి కూటమి ప్రభుత్వం ద్వారా సమస్యలు పరిస్కరించడడమే ముఖ్య ఉద్దేశం అన్నారు.సంస్యగత ఎన్నికల్లో భాగంగా బూతు స్థాయినుంచి రాష్ట్ర కమిటీ నిర్మాణం,రాష్ట్ర అధ్యక్షుల నియామకం తో పూర్తి స్థాయి లో కార్యకర్తలను తయారుచేయడమే లక్షం అన్నారు.రాయలసీమ అభివృద్ధి ధ్యేయంగా బిజెపి పార్టీ ముందుకు సాగుతుందని,గత ప్రభుత్వాలు,పాలకుల నిర్లక్షం వల్ల రాయలసీమ సమస్యలు,సమస్యలుగానే మిగిలిపోయాయన్నారు. పాలకులు రాయలసీమ సమస్యలు ఉన్నా స్పందించకుండా కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యారన్నారు.2017 లో మంచినీటి సమస్య పరిష్కారం కోసం చేపట్టిన అమృత స్కీమ్ నత్తనడక నడిచి 7,8 ఏళు గడిచినా సరైన ఫలితాలు చూపించలేకపోయారన్నారు. కేంద్ర నిధులతో జాతీయ రహదారులు,నూతన రైల్వే మార్గాలు,గ్రామాల్లో సి.సి.రోడ్లు,డ్రైన్ లు,మరుగుదొడ్లు, నివాస గృహాలు,ఉచిత రేషన్,పెన్షన్లు, ఉపాధి హామీ పథకాలు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రూపుదిద్దుకుంటున్నాయి అని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి లోతుగా చేరగానికి కొంత సమయం గ్యాప్ వచ్చిందని అన్నారు.ఈ నేపథ్యంలోనే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి. ఎన్.మాధవ్ కేంద్ర నిధులు,పథకాలు ప్రజలకు పూర్తి స్థాయిలో చేరవేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు.అందులో భాగంగానే ఆయన 27 రాత్రి నంద్యాలకు చేరుకొని సూరజ్ గ్రాండ్ లో బసచేసి,28 న శాఖకు హాజరై ,7 గంటలకు పట్టణంలో ఒక ప్రాంతంలో చాయ్ పై చర్చ కార్యక్రమంలో భాగంగా స్థానిక సమస్యలపై ప్రజలతో ముచ్చటిస్తారని అన్నారు.జిల్లా పార్టీ కార్యాలయంలో 9 గంటలకు అల్పాహారం ముగించుకొని కాసేపు గ్రామ స్థాయి కార్యకర్తలను పలకరిస్తారన్నారు. పద్మావతీ నగర్ ఆర్చి నుంచి శోభాయమానంగా,పట్టణ మంతా శోభా వచ్చేలా తీర్చిదిద్దుతూ వేలాది బిజెపి నాయకులు,కార్యకర్తల మధ్య శోభాయాత్ర మున్సిపల్ కార్యాలయం మీదుగా సౌజన్య ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకుంటుందని అన్నారు.అక్కడ సమావేశం అనంతరం సాయంత్రం జిల్లా పార్టీ కార్యాలయంలో 4 నుంచి 5 వరకు కేవలం మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ కార్యక్రమం ఉంటుందన్నారు.చిట్ చాట్లో జిల్లా సమస్యలు, రాయలసీమ సమస్యలు, రోడ్లు,రైల్వే, వ్యవసాయ,రావాల్సిన కళాశాలలు,కేంద్ర పథకాలు తో పాటు అన్ని సమస్యలు ఆయన దృష్టికి తీసుకొని రావాలన్నారు.సాయంత్రం స్టేట్ బ్యాంక్ కాలనీలో ప్రముఖ రామకృష్ణా విద్యా సంస్థల అధినేత జి.రామకృష్ణా రెడ్డి నివాసంలో రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తో మేధావులు,వ్యాపార వర్గాలు,రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ వివిధ రంగాల్లో నెలకొన్న సమస్యలు,రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొనిపోయి సమస్యలు తీర్చే ప్రయత్నం చేయడమన్నారు.రాష్ట్ర స్థాయి సమస్యలు కూటమి ప్రభుత్వంలో భాగస్వామి అయిన బిజెపి పార్టీ ప్రజల వెంట ఉంటుందని అనేదానికి నిదర్శనం అన్నారు.ప్రధానంగా నంద్యాల జిల్లాలో నెలకొన్నసమస్యలు,దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు మంచి అవకాశమన్నారు. బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ నంద్యాల పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో నిమ్మ కాయల సుధాకర్, కశెట్టి చంద్రశేఖర్,పసుపుల రవి కుమార్,ఉపేంద్రనాథ్ రెడ్డి,మురళీధర చౌదరి పాల్గొన్నారు.

# శిథిలావస్థలో పాఠశాలను కొనసాగిస్తుండడంపై గిరిజన సంక్షేమ వసతి గృహ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం.

**ఆళ్లగడ్డలోని గిరిజన సంక్షేమ వసతి గృహం ఆకస్మిక తనిఖీ.**

**శిథిలావస్థలో ఉన్న భవనాల్లో విద్యార్థులను ఉంచొద్దండి. -జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై, 26 :**
ఆళ్లగడ్డలో శిథిలావస్థలో ఉన్న భవనంలో గిరిజన సంక్షేమ విద్యార్థులకు పాఠశాలను కొనసాగిస్తుండడంపై గిరిజన సంక్షేమ వసతి గృహ నిర్వాహకులు, ఇంజనీరింగ్ అధికారులపై జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం వేరొక గృహంలో వసతి మరియు పాఠశాలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. శనివారం ఆళ్లగడ్డలోని గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా భవనాన్ని పరిశీలించారు. భవనం చాలా చోట్ల శిథిలావస్థకు వచ్చిందని వెంటనే వసతి గృహంలో ఉన్న 192మంది విద్యార్థులను ఇళ్లకు పంపించి వేరొక వసతి గృహంలో ఏర్పాటు చర్యలు తీసుకోవాలని వసతి గృహ అధికారులను ఆదేశించారు. భవనం శిథిలావస్థలో ఉందని గత ఐదు రోజుల క్రితం పత్రికల్లో వార్తలు వచ్చినా కూడా చర్యలు తీసుకోకపోవడం పై గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులపై కలెక్టర్ తీవ్రంగా మండిపడ్డారు. జిల్లాలో అధిక వర్షాల వల్ల శిథిలావస్థలో ఉన్న భవనానికి ఏ సమయంలోనైనా ఏదైనా ప్రమాదం జరిగితే అందులో ఉన్న విద్యార్థుల పరిస్థితి ఏంటి అని సంక్షేమ వసతి గృహ అధికారులను ప్రశ్నించారు. ఆళ్లగడ్డ లోని కందుకూరు రోడ్డు నందు ఉన్న నూతన భవనంలోకి మార్చనున్నట్లు అధికారులు ఈ సందర్భంగా కలెక్టర్కు వివరించారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న గృహంలోకి విద్యార్థులను జాగ్రత్తగా తరలించాలన్నారు. నూతన భవనంలోకి మార్చిన వెంటనే విద్యార్థుల చదువుకున్న దృష్టిలో ఉంచుకొని వెంటనే పాఠశాలను ప్రారంభించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మార్చిన భవనంలో విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని మౌలిక వసతులు ఉండేటట్టు చూడాలని ప్రిన్సిపల్ కు సూచించారు. అదేవిధంగా కందుకూరు రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేస్తున్న గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. నాణ్యతతో పనులు చేపట్టి పాఠశాలను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను, పాఠశాల సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వివిధ భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలలో ఏవైనా శిథిలావస్థలో ఉంటే సదరు భవనాలలో ఎటువంటి పరిస్థితులలో విద్యార్థులను ఉంచకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

అనంతరం పడకండ్లలో శిథిలావస్థలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలనుకూడా కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల ఆవరణం, వంట గది పరిశుభ్రంగా లేవని, పాఠశాల గదులన్నిటికీ చీలికలు, ప్యాచ్ వర్క్ ఉండడాన్ని గుర్తించి వెంటనే పాఠశాలను పరిశీలించి అందుకు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాలో అధిక శాతం వర్షపాతం నమోదవుతున్న కారణంగా వసతి గృహాలు నిర్వహిస్తున్న భవనాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సంక్షేమ వసతి గృహ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీ గుర్రప్ప, ఇంజనీరింగ్ విభాగపు అధికారులు, గురుకుల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

**ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి.**

**పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.**

**మోడల్ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి.**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**





**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ, జూలై 25:**
ఆళ్లగడ్డ మండలం, పడగండ్ల గ్రామంలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను శనివారం జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో 1,వ తరగతి నుంచి 5,వ తరగతి వరకు విద్యార్థులు ఉన్నారని వీరికి ఒక్కొక్క క్లాస్ కు ఒక టీచర్ ఉన్నారన్నారు. మండల పరిషత్ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కటి విద్యను అందించాలన్నారు.

ఆదర్శ పాఠశాల అంటే ప్రతి అంశంలోనూ ఏ గ్రేడ్ లో ఉండాలన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉన్నాయని ఉపాధ్యాయులు చొరవ తీసుకొని పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మోడల్ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణులు అయ్యేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి అన్నారు.

ఇకనుంచి పాఠశాలలను తరచూ విజిట్ చేయడం జరుగుతుందని పాఠశాలల్లో అపరిశుభ్రత నెలకొన్నట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అక్కడ ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ సూచించారు.

# ఆళ్లగడ్డలో ఘనంగా కార్గిల్ విజయోత్సవం.







**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జూలై 26:**
కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ పై భారత్ విజయం సాధించి నేటికీ 26 సంవత్సరాల అయినా సందర్భంగా 26వ కార్గిల్ విజయ్ దివస్ పురస్కరించుకొని అమర వీర జవానులకు సెల్యూట్ చేస్తూ అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ భాష ఆధ్వర్యంలో సిరివెళ్ల లో ఇఖ్రా ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో కరస్పాండెంట్ అష్ఫాక్ అహ్మద్ పాఠశాల డైరెక్టర్ షేక్ సాఖిబ్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు 26వ వ కార్గిల్ విజయ్ దివాస్ బ్యానర్ మరియు వీరమరణం పొందిన కార్గిల్ వీర సైనికుల చిత్రపటం జాతీయ జెండాలతో ప్రదర్శనగా దేగల పేట నుండి చౌక్ సెంటర్ మీదుగా ఆటో సెంటర్ వరకు ర్యాలీగా జై జవాన్ జై జై జవాన్ భారత్ మాతాకీ జై భారత్ జై జై భారత్ కార్గిల్ యుద్ధ వీరులైన కెప్టెన్ విక్రమ్ పాత్ర అమర్ రహే మనోజ్ కుమార్ పాండే అమర్ రహే యోగేంద్ర సింగ్ యాదవ్ అమర్ రహే సంజయ్ కుమార్ అమర్ రహే మేజర్ రాజేష్ అమర్ రహే మేజర్ పద్మపాని ఆచార్య అమర్ రహే అంటూ నినాదాలతో సెల్యూట్ చేసి జై హింద్ అంటూ జాతీయ గీతం ఆలపించి దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా అపుస్మ ఆళ్లగడ్డ నియోజవర్గం అధ్యక్షులు టి అమీర్ భాష మాట్లాడుతూ దేశ రక్షణలో సైనికుల త్యాగాలు ధైర్యసహసాలు దేశభక్తి భారతీయులందరికీ స్ఫూర్తిదాయకం 1999 సంవత్సరం మే నెల జూన్ జూలై నెలలో దాదాపు 73 రోజులు భారత సైన్యం పాకిస్తాన్ సైన్యంపై జూలై 26వ తేదీ విజయం సాధించిన సందర్భంగా ప్రతి సంవత్సరం జూలై 26 ను కార్గిల్ విజయ్ దివాసుగా జరుపుకుంటూ కార్గిల్ యుద్ధంలో భద్రతా దళాలు ప్రాణ త్యాగాలు అసమాన ధైర్య సాహసాలు స్మరించుకుంటూ 5 27 మంది వీరమరణం పొందిన సైనికులకు శ్రద్ధాంజలి అర్పిస్తున్నారు.

# కోసిగి వ్యవసాయ సహకార సంఘం బ్యాంకు చైర్మన్ గా నాడిగేని అయ్యన్న ప్రమాణస్వీకారం.

**ముఖ్య అతిథిగా మంత్రాలయం తెదేపా ఇంచార్జీ వర్యులు రాఘవేంద్ర రెడ్డి.**

**ఆహ్వానం మేరకు హాజరైనా యువ నాయకులు సతీష్ నాయుడు సురేష్ నాయుడు.**





**ఆంధ్ర ప్రగతి కోసిగి జూలై 26:** శనివారం నాడు కోసిగి నందు నాడిగేని అయ్యన్న సొసైటీ బ్యాంకు చైర్మన్ ప్రమాణ స్వీకారం మహోత్సవానికి హాజరై చైర్మన్ కి మరియు ఇద్దరు మెంబర్లుకు మొత్తం త్రిసభ్య సభ్యులకు శుభాకాంక్షలు తెలియజెయ్యడం జరిగినది. ఈ సందర్భంగా పార్టీ కష్టపడిన ప్రతి నాయకుడిని కార్యకర్తను ఇలాంటి పదువులకు గుర్తించి అవకాశం కల్పిస్తుందని,పార్టీ కష్టనష్టాలలో నిలిచి పనిచేస్తే తనంతటే తానే పదవులు వరిస్తాయాని తెలియజేస్తూ, భవిషత్తులో ప్రతిఒక్కరికి న్యాయం చేసే బాధ్యత మన ఇంచార్జీ వర్యులు రాఘవేంద్ర రెడ్డి గారు తీసుకుంటారని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు కోసిగి ముత్తు రెడ్డి,వక్రన్నీ వెంకటేష్, మండల కన్వీనర్ జ్ఞానేశ,కోసిగయ్య,సొట్టయ్య, నర్సిరెడ్డి,గాలం వీరేష్, జనసేన ఇంచార్జీ వర్యులు లక్ష్మణ్, బిజెపి నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, హరివిలి వీరేష్,మాజీ జడ్పీటీసీ వెంకటేష్, రామకృష్ణ,అడ్వకేట్ వీరేష్,లావణ్య,నాగరాజు, బసప్ప , వెంకటేష్,మొదలగు మండలం నందు అన్ని గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో పాటు రోడ్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం.

**- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్త.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ జూలై 26:**
ప్రతి శనివారం రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పించాలన్న కర్నూలు రేంజ్ డీఐజీ శ్రీ కోయ ప్రవీణ్ మరియు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి మంద.జావళి ఆల్ఫోన్స్ సూచనలతో నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా నంద్యాల పట్టణ కేంద్రంలో ముఖ్యమైన కూడళ్ల వద్ద డ్రోన్ కెమెరాలతో ట్రాఫిక్ క్రమబద్ధీకరించడంతో పాటు రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మోటార్ సైకిల్ పై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు సీటు బెల్ట్ ధరించడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఉపయోగించకూడదని, వేగ పరిమితి పాటించడం, ట్రాఫిక్ సంకేతాలను గౌరవించడం వాటిని పాటించడం వంటి ముఖ్యమైన రహదారి భద్రత నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనం నడపడం, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్ వంటి చట్ట విరుద్ధ చర్యలపై చట్టపరమైన చర్యలు మరియు జరిమానాలు ఎలా ఉంటాయో వివరించారు.

# దొర్నిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్.

**అసాంఘిక,సంఘ విద్రోహశక్తుల ఆట కట్టించి నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం.**

**అనుమానిత ప్రాంతాలు, అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో విస్తృతంగా దాడులు.**

**సరైన ధ్రువపత్రాలు లేని 03 ట్రాక్టర్లు 05 మోటార్ సైకిళ్ళు సీజ్.**

**ఇన్స్పెక్టర్ మురళీధర్ రెడ్డి.**





ఆంధ్ర ప్రగతి దొర్నిపాడు క్రైమ్ జూలై 26:నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ సూచనలతో ఆళ్లగడ్డ రూరల్ ఇన్స్పెక్టర్ మురళీధర్ రెడ్డి మరియు సబ్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ రూరల్ సర్కిల్ దొర్నిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లి గ్రామం నందు నేడు నేరనివారణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆళ్లగడ్డ రూరల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ రూరల్ సర్కిల్ లోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాలలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాలను నివారించడమే లక్ష్యంగా మరియు గ్రామాలలో ఎలాంటి గొడవలు అల్లర్లు జరగకుండా నివారించుటకు పోలీసులు ప్రజల కొరకు ఉన్నారనే భరోసా కల్పించడం కొరకు ఈ కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ సెర్చ్ ఆపరేషన్ లో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది బృందాలుగా ఏర్పడి గ్రామంలోని అనుమానితులు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించి సరైన ధ్రువపత్రాలు లేని 03 ట్రాక్టర్లు 05 మోటార్ సైకిళ్ళు సీజ్ చేయడంతోపాటు 19 మందిపై మోటార్ వెహికల్ చట్టం ఉల్లంఘన పై జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ రూరల్ ఇన్స్పెక్టర్ గారితో పాటు సబ్ ఇన్స్పెక్టర్లు వరప్రసాద్,నగీన, సురేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పాణ్యం మండలం గిరిజన పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్.

**గిరిజన విద్యార్థులు, అస్వస్థతకు కారణం అపరిశుభ్ర తాగునీరు మరియు ఫుడ్ పాయిజనింగ్.**

## ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్సీ ఇసాక్ బాషా ఆగ్రహం.

**ఆంధ్ర ప్రగతి పాణ్యం జులై 26:**
పాణ్యంలోని గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ కారణంగా దాదాపు 23 గిరిజన విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. నిన్న రాత్రి భోజనం చేసిన తర్వాత విద్యార్థులకు కడుపునొప్పి, వాంతులకు గురయ్యారు. సమాచారం తెలుసుకున్న, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా పాఠశాలను సందర్శించి, పిల్లలను పరామర్శించారు.
విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై ఎమ్మెల్సీ ఇసాక్ బాషా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విద్యార్థుల అనారోగ్యానికి పాఠశాలలో సరఫరా అవుతున్న అపరిశుభ్రమైన త్రాగునీరు మరియు ఫుడ్ పాయిజనింగ్ ప్రధాన కారణమని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులకు కనీస వసతులు కూడా లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు."పాఠశాలలో కిచెన్ దుస్థితిలో ఉంది, డైనింగ్ హాల్ లేదు, సరైన వంట మాస్టర్లు కూడా లేరు, ఆర్ ఓ




ప్లాంట్ పని చేయడం లేదు " అని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పిల్లలు ఇలాంటి ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం సరైన వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు. అంతేకాకుండా, గత ప్రభుత్వం జగనన్న పాలనలో పిల్లలకు అందించిన చిక్కి మరియు ఇతర పౌష్టికాహార కార్యక్రమాలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం



నిలిపివేసిందని ఇసాక్ బాషా ఆరోపించారు. పిల్లల ఆరోగ్యానికి అత్యవసరమైన పౌష్టికాహారాన్ని నిలిపివేయడం దారుణమని, ఇది పిల్లల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన మండిపడ్డారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, తక్షణమే పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా కార్గిల్ విజయ్ దివస్.

**వీర సైనికులకు సత్కారం. -సైనికుల త్యాగాలు సమాజానికి స్ఫూర్తిదాయకం: డాక్టర్ రవి కృష్ణ.**



కార్గిల్ విజయ్ దినోత్సవం సందర్భంగా సైనికులను సత్కరిస్తున్న నంద్యాల లయన్స్ క్లబ్.



కార్గిల్ విజయ్ దినోత్సవం సందర్భంగా సైనికులను సత్కరించిన నంద్యాల లయన్స్ క్లబ్

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 26:**
శనివారం కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వీర సైనికులను సత్కరించి, అమరులైన వీర సైనికులకు నివాళు లర్పించారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశుల నాగరాజు అధ్యక్షతన, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్ నిర్వహణలో, సీనియర్ లయన్స్ సభ్యులు జి. రవి ప్రకాష్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రంగనాయకులు, అమృతసర్ సెక్టర్ లో హవాల్దర్ గా ఇటీవలి ఆపరేషన్ సింధూరులో పనిచేసిన వై. శ్రీనివాసులను శాలువ, పూలమాల, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐ.ఎమ్.ఎ. మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ 1999లో కార్గిల్ ప్రాంతాన్ని ఆక్రమించిన పాకిస్తాన్ సైనికుల్ని తరిమికొట్టి భారత ఆధీనంలోకి తెచ్చుకున్న ఈ రోజును కార్గిల్ విజయ దినోత్సవం గా నిర్వహించి,అమరులైన వీర సైనికులకు నివాళులర్పించి వారి త్యాగాలను మననం చేసుకుంటామని అన్నారు. వారి స్ఫూర్తిగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లయన్స్ క్లబ్ ల సమాఖ్య మాజీ అధ్యక్షుడు ఏ.వి.ఆర్.ప్రసాద్ మాట్లాడుతూ సరిహద్దులలో అహర్నిశలు దేశాన్ని కాపాడుతున్న వీర జవాన్ల త్యాగాలు గుర్తుంచుకుని,దేశ సమగ్రతను కాపాడడంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవల్సిన అవసరం ఉందని అన్నారు.
ఈ సందర్భంగా మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు రంగనాయకులు మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో ఎందరో ప్రాణ త్యాగం వలన కార్గిల్ ని మన ఆధీనంలోకి తెచ్చుకోగలిగామని అన్నారు. నంద్యాల లయన్స్ క్లబ్ ప్రతి ఏటా కార్గిల్ విజయ దివస్ రోజున మాజీ సైనికులను, విధుల్లో ఉన్న సైనికులను ఆహ్వానించి సత్కరించడం ప్రశంసనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కృష్ణ, ఏవిఆర్ ప్రసాద్ లతో పాటు లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సోమేశుల నాగరాజు, తాతిరెడ్డి భాస్కర రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, కార్యక్రమం స్పాన్సరర్ రవి ప్రకాష్ , రీజియన్ చైర్మన్ పీ.వీ.సుధాకర్ రెడ్డి, జోనల్ చైర్మన్ నిజాముద్దీన్,లయన్స్ సభ్యులు ఆంజనేయులు గుప్తా, భవిరిశెట్టి శ్రీకాంత్, రమణయ్య,చంద్రమోహన్,పోసిన సుబ్బారావు, యూసుఫ్, రామయ్య పాల్గొన్నారు.

# లక్ష్మీదేవికి పింఛన్ మంజూరు చేసిన బిసి రాజారెడ్డి.

**49 ఏళ్లుగా వింత వ్యాధితో బాధపడుతున్న లక్ష్మీదేవి.**
**సొంత డబ్బులతో ప్రతి నెల రూ.500 పింఛన్ మంజూరు చేసి మానవత్వం చాటుకున్న బిసి రాజారెడ్డి.**

ఆంధ్ర ప్రగతి బనగానపల్లె జూలై 26:
49 సంవత్సరాలుగా వింత వ్యాధితో బాధపడుతున్న లక్ష్మీదేవికి పింఛన్ మంజూరు చేసి బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి మానవత్వం చాటుకున్నారు. కోవెలకుంట్ల పట్టణం గాంధీనగర్ కు చెందిన పద్మావతి బాయి , నరసింగరావు దంపతులకు 49 ఏళ్ల క్రితం లక్ష్మీదేవి అనే ఓ కుమార్తె జన్మించింది. పుట్టినప్పటినుంచి లక్ష్మీదేవి వింత వ్యాధితో బాధపడుతోంది. కనీసం నడవలేక ఎటువంటి కదలికలు లేక ఉలుకు పలుకు లేకుండా ఉంటున్న లక్ష్మీదేవిని 49 ఏళ్లుగా తల్లి పద్మ పద్మావతి బాయి అన్ని తానై చూసుకుంటుంది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో హౌస్ హోల్డింగ్ మ్యాప్ పుణ్యమా అని లక్ష్మీదేవికి వస్తున్న వికలాంగ పెన్షన్ కూడా రద్దు కావడంతో పద్మావతి బాయి కి కుటుంబ పోషణ భారంగా మారింది. పత్రికల ద్వారా ఈ విషయం తెలుసుకున్న బిసి రాజారెడ్డి గారు మానవత హృదయంతో స్పందించి ప్రతినెల రూ.500 చొప్పున సొంత డబ్బులతో లక్ష్మీదేవికి పింఛన్ మంజూరు చేశారు. శనివారం రూ.500 పింఛను



లక్ష్మీదేవికి అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి కుటుంబ సభ్యులు బిసి రాజారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు రాయలసీమకు తీవ్ర నష్టం కలిగిస్తాయి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 26:**
2023 సార్వత్రిక ఎన్నికల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడానికై బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ఎన్ డి ఎ ప్రభుత్వం తీసుకున్న రాజ్యాంగ విరుద్ధమైన క్యాబినెట్ నిర్ణయాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరీ ముఖ్యంగా అత్యంత వెనుకబడిన రాయలసీమ జిల్లాల సాగునీటి హక్కులకు శరాఘాతమైనప్పటికి, అప్పుడు అధికారంలో వున్న వైయస్ఆర్ సిపి ప్రభుత్వం వ్యతిరేకించకపోవడం, ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలో వున్న తెలుగుదేశం ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం కూడా ఆంధ్రప్రదేశ్ కు జరిగే తీవ్ర నష్టాన్ని పట్టించుకోకుండా ఉదాసీనంగానే వ్యవహరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్నాయని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి మండిపడ్డారు.
బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు తెలంగాణ ప్రభుత్వం కెసి కెనాల్ నీటి వాటాపై వినిపిస్తోన్న వాదనలపై బొజ్జా స్పందిస్తూ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. శనివారం నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా మాట్లాడుతూ..
ప్రపంచ వారసత్వ సాగునీటి సంపదగా గుర్తింపు పొందిన అత్యంత పురాతనమైన కేసి కెనాల్ కు బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 39.9 టి ఎం సి ల నీటి వాటాను 18.51 టి ఎం సి లకు తగ్గించి, ఆదా అయిన నీటిని తెలంగాణకు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం బ్రిజేష్ కుమార్ ముందు వాదనలో వినిపిస్తోందనీ ఇది కేవలం కేసీ కెనాల్ నీటి హక్కులకు తగ్గించడానికి చేస్తున్న ప్రయత్నం మాత్రమే కాదనీ ఇలాంటి వాదనలనే ఆంధ్రప్రదేశ్లోని అన్ని ప్రాజెక్టుల మీద తెలంగాణ ప్రభుత్వం చేస్తున్నదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త టర్మ్ ఆఫ్ రిఫరెన్స్ వలన ఇలాంటి అసంబద్ధమైన వాదనలను తెలంగాణ ప్రభుత్వం చేయడానికి అవకాశమిచ్చిందనీ.. కొత్త టర్మ్ ఆఫ్ రిఫరెన్స్ ప్రకారం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ నీటి వాటాలను కేటాయిస్తే రాయలసీమలో ఉన్న అన్ని ప్రాజెక్టులు కేవలం "స్మారక చిహ్నాలు"గా మిగిలడమే గాక ఎడారి ప్రాంతంగా మారే ప్రమాదం పొంచి ఉందని



ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంట్ లో రాజ్యాంగబద్దంగా ఏర్పడిన అంతర్ రాష్ట్ర జల వివాదాల చట్టం ప్రకారం కృష్ణా జలాల పంపిణీకి బచావత్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసారనీ..అదే బచావత్ ట్రిబ్యునల్ కృష్ణా జలాలపై ఆధారపడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్మించిన, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అన్నింటికీ నీటి కేటాయింపులు కల్పించిందనీ ప్రాజెక్టుల వారీగా కేటాయించిన నీటిని ఆ ప్రాజెక్టులకే కొనసాగించే విధంగా బ్రిజేష్ కుమార్ కు "టర్మ్ ఆఫ్ రెఫరెన్స్" ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో కూడా పొందుపరిచిన విషయాన్ని బొజ్జా గుర్తు చేసారు.
ఈ విధంగా హక్కులు పొందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మరీ ముఖ్యంగా రాయలసీమ ప్రాజెక్టుల నీటి హక్కులను తగ్గించి, ఆ విధంగా ఆదా అయిన నీటిని తెలంగాణ ప్రాజెక్టులకు కేటాయించుకునే అవకాశం కల్పించే లాగా బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కు "కొత్త టర్మ్ ఆఫ్ రెఫరెన్సు"ను ఇస్తూ కేంద్రంలో ఉన్న బిజెపి ఆధ్వర్యంలోనీ ఎన్డీఏ ప్రభుత్వం తెలంగాణ శాసనసభ ఎన్నికలకు ముందు అక్టోబర్ 4, 2023 న క్యాబినెట్ నిర్ణయం తీసుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్ర ద్రోహం తలపెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం మీద ఒత్తిడి తేవాలని పాలకుల దృష్టికి తీసుకొచ్చినా నేటి వరకు ఆ దిశగా చర్యలు తీసుకోలేదని విమర్శించారు.రాష్ట్ర విభజన అంశాలను త్వరగా పూర్తిచేసి రెండు రాష్ట్రాల మధ్య సఖ్యత ఏర్పాటు చేయవలసిన బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా రాజకీయ లబ్ధి కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జుట్లకు ముడివేసి లాభం పొందాలని ఎదురుచూస్తున్నదనీ ఇలాంటి దిగజారుడు బిజెపి పార్టీ చర్యలను ఆంధ్రప్రదేశ్ సమాజం ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.తమ అధినాయకులను గుడ్డిగా నమ్ముతూ జరుగుతున్న పరిణామాల పట్ల నిర్లిప్తంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాజం మేల్కొనాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. మన నీటి హక్కులపై ప్రజా ప్రతినిధుల ఇప్పటికైనా దృష్టి పెట్టిలాగా సమాజం ఒత్తిడి పెంచాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవించి కొత్త టర్మ్ ఆఫ్ రిఫరెన్స్ ను రద్దు చెయ్యాలని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టడానికి ప్రజాప్రతినిధుల బాధ్యత చేపట్టాలని బొజ్జా విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా కార్గిల్ విజయ్ దివస్ సంస్మరణ దినోత్సవం.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 26:** నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాలలో ఈరోజు అనగా 26- 7-25న కార్గిల్ విజయ దివస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ షేక్ ఇస్మాయిల్ హాజరయ్యారు. ఎన్సిసి క్యాండిడేట్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా యువత ఎక్కువగా ఉన్న దేశం భారతదేశం కాబట్టి విద్యార్థులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని బాగా చదువుకొని సమాజానికి దేశానికి ఉపయోగపడాలని మాదకద్రవ్యాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అంతర్జాతీయ కుట్రలో భాగంగా భారతదేశము ఎదగకుండా అనేకమైనటువంటి శక్తులు పనిచేస్తున్నాయని మనం ఎంతో అప్రమత్తంగా ఉండాలి. విద్యార్థులు క్రమశిక్షణతో నైతిక విలువలతో మెలగాలి.దేశ రక్షణలో సైనికుడు చేస్తున్న త్యాగాలను గుర్తించాలి. ఎంతోమంది సైనికులు దేశం కోసం ప్రాణాలను త్యాగం చేశారు ఇలాంటి కార్యక్రమాలు జరుపుతున్నప్పుడు విద్యార్థుల ఆ విషయాలను మళ్ళీ ఒకసారి గుర్తుకు చేసుకోవాలి నాయకులుగా ఎదగడానికి ప్రయత్నం చేయాలి. రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ శ్రీ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇండియా గేట్ వద్ద కార్గిల్ విజయ దివస్ విజయానికి గుర్తుగా అమరవీరులు త్యాగానికి ప్రతిఫలంగా ఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద దేశ ప్రధాని అమరవీరుల సైనికులకు నివాళు లర్పిస్తారు. ముఖ్యంగా ఎన్సిసి క్యాండిడేట్స్ దీని నుండి ప్రేరణ పొంది ప్రతి పౌరుడు సైన్యంలో చేరి దేశానికి సేవ చేసే సంకల్పాన్ని కలిగి ఉండాలని అన్నారు. కళాశాల డైరెక్టర్ శ్రీ హేమంత్ రెడ్డి మాట్లాడుతూ కార్గిల్ విజయ్ దివస్ ప్రతి సంవత్సరం జూలై 26న నిర్వహించబడుతుంది. 1999 జులై 26న భారత సైన్యం పాకిస్తాన్ సైనికులను మరియు ఉగ్రవాదులను కార్గిల్ ప్రాంతం నుండి విజయవంతంగా వెనక్కి తిప్పిన ఘనతకు గుర్తుగా ఈ రోజు జరుపుకుంటారు. ఈ యుద్ధంలో "ఒపరేషన్ విజయ్" పేరుతో భారత సైన్యం గొప్ప ధైర్యం, త్యాగం చూపింది. అనేక మంది జవాన్లు తమ ప్రాణాలు అర్పించి దేశాన్ని రక్షించారు. ఈ రోజు, వీర జవాన్ల త్యాగాన్ని స్మరించుకునే రోజు మాత్రమే కాకుండా, దేశభక్తిని మిళితం చేసుకునే ప్రత్యేకమైన దినోత్సవం
% మీకు కార్గిల్ విజయ్ దివస్ శుభాకాంక్షలు "దేశాన్ని రక్షించడానికి ప్రాణాలు అర్పించిన వీరులకు మన హృదయపూర్వక వందనాలు అర్పించాలి. వీరుల త్యాగం వందల సంవత్సరాల వరకు దేశం గర్వించేది. కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా వీరులకు నివాళి అర్పిద్దాం.కార్గిల్ విజయం ు జవాన్ల ధైర్యానికి, దేశ భక్తికి అద్దం. వారి సాహసానికి శత కోటి వందనాలు,ఒక సైనికుడి త్యాగమే దేశ భవిష్యత్తుకు బలమైన పునాది. కార్గిల్ వీరులకు నమస్సులు." కార్యక్రమంలో ముఖ్య అతిథి శ్రీ షేక్ ఇస్మాయిల్ ను మెమెంటో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎన్సిసి క్యాండెట్స్ మాట్లాడిన ప్రసంగాలు అందరిని ఆకట్టుకున్నాయి. సభా కార్యక్రమం అనంతరం నంద్యాల పట్టణంలో రామకృష్ణ పీజీ కాలేజీ స్టేట్ బ్యాంక్ కాలనీ నుండి టూ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు ఎన్సిసి%జ%కెడేట్స్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎన్సిసి క్యాడేట్స్ దేశభక్తి ఉట్టిపడేలా నినాదాలు చేస్తూ ఎంతో విజయవంతంగా ర్యాలీనీ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి ఆఫీసర్లు లెఫ్టినెంట్ కమల్ ఖాన్, కేర్ టేకర్ ఆఫీసర్ లక్ష్మీ దుర్గ, డాక్టర్ లలితా సరస్వతి కళాశాల అధ్యాపకులు విద్యార్థులు ఎన్సీసీ క్యాడేట్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నెరవాడ బాలుర గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేయాలి.

**ఆంధ్ర ప్రగతి పాణ్యం జూలై 26:**
పాణ్యం మండల కేంద్రంలో నేరవాడ దగ్గర ఉన్న ఏపీ సాంఘిక సంక్షేమ బాలుర గిరిజన గురుకుల పాఠశాల లో నిన్న రాత్రి 25 మంది విద్యార్థులకు విరోచనాలు, వాంతులు రావడం జరిగింది.అని అన్నారు. అనంతరం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ స్టేట్ నెంబర్ వనం వెంకటాద్రి రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్ ఆల్ ఇండియా యూత్ లీగ్ పాణ్యం నియోజకవర్గ అధ్యక్షులు చిరంజీవి నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా నంద్యాల జిల్లా అధ్యక్షులు బత్తిని ప్రతాప్ ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నాగ సురేంద్ర లు మాట్లాడుతూ పాణ్యం మండల కేంద్రంలో ఉన్నటువంటి నెరవాడ బాలుర సాంఘిక సంక్షేమ గిరిజన గురుకుల పాఠశాలలో 25 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిసన్ అవడం జరిగింది. అంతేకాకుండా నిన్న రాత్రి నుంచి విద్యార్థులకు వాంతులు.విరోచనాలు అధికంగా రావడంతో పాణ్యం మండలంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. అదేవిధంగా ఈరోజు22మంది విద్యార్థులను ఉదయం డిశ్చార్జ్ చేసి తిరిగి హాస్టల్ కు పంపడం జరిగింది ముగ్గురు విద్యార్థులకు తీవ్రంగా ఉండడంతో హాస్పిటల్లోనే ఉంచుకోవడం జరిగింది. వారిని




సాయంకాలం 4:30 నిమిషాలకు తిరిగి పంపడం జరిగింది.అదేవిధంగా హాస్టల్లో విద్యార్థులకు సరైన భోజనం అందక పాడైపోయిన కూరగాయలు ఉడికి ఉడకని అన్నం పెట్టడం వలన విద్యార్థులు అస్వస్థకు గురి కావడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా పాణ్యం మండల కేంద్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర గిరిజన గురుకుల పాఠశాలను నేరవాడకు తరలించడం చాలా బాధాకరమని వారు అన్నారు. నేరవాడలో ఉన్న గురుకుల పాఠశాల ఆవరణంలో సరైన సౌకర్యాలు సరిగా లేక విద్యార్థులు తీవ ఇబ్బందులకు గురి అవుతున్నారు. అంతేకాకుండా పక్కనే గర్ల్స్ హాస్టల్ ఉంది కాబట్టి గురుకుల పాఠశాలను పాణ్యం గ్రామనికి తరలించాలని అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో ప్రిన్సిపల్ వార్డెన్ విఫలమయ్యారని వారిని వెంటనే విధుల నుంచి తొలగించాలని విద్యార్థి సంఘాలు యువజన సంఘాలు డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా నెల రెండుసార్లు విద్యార్థులకు మెడికల్ చెకప్ లు చేసి ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూసుకోవాలని వారు కోరారు లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ పాణ్యం నియోజకవర్గ అధ్యక్షులు బాలకృష్ణ నాయక్. తిరుమలేష్. విద్యార్థి సంఘ నాయకులు రాము. రాజు. తదితరులు పాల్గొన్నారు.


# గడివేముల స్కూల్ బస్సు డ్రైవర్లకు రోడ్ సేఫ్టీ పై అవగాహన.

### సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి.



**ఆంధ్ర ప్రగతి గడివేముల జులై 26:**కర్నూల్ రేంజ్ డీఐజీ శ్రీ కోయ ప్రవీణ్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో గడివేముల సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో నేడు గడివేముల గ్రామం నందు గల స్కూల్ బస్సు డ్రైవర్లకు రోడ్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు మరియు కళాశాలల బస్సు డ్రైవర్లకు రహదారి భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా పిల్లలను తరలించే సమయంలో పాటించాల్సిన భద్రతా నియమాల గురించి వివరించడం జరిగింది. బస్సుల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా పర్మిట్, ఫిట్నెస్, పొల్యూషన్ లాంటి ధృవీకరణ పత్రాలను అప్డేట్ చేసుకోవాలి అని సూచించారు.డ్రైవింగ్ లైసెన్స్, యూనిఫాం, స్కూల్ బస్సులలో అగ్నిమాపక పరికరాలు, ఇనుప మెష్ తో విండో బ్లాకింగ్, రోజువారీ బస్సు కండిషన్ తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు పికప్ మరియు డ్రాప్ సమయంలో విద్యార్థులతో దురుసుగా ప్రవర్తించడం, కొత్త ట్రాఫిక్ నియమాలు మరియు నిబంధనలు మరియు కొత్త జరిమానా మొత్తాల గురించి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది.


# మహానంది క్షేత్రంలో పరమేశ్వరుని దర్శించుకున్న ప్రముఖులు.



**ఆంధ్ర ప్రగతిమహానంది జులై 26:**మహానంది పుణ్యక్షేత్రంలో శనివారం స్టేట్ హైవేస్ ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, కర్నూల్ ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి, నంద్యాల ఈఈ శ్రీధర్ రెడ్డి పూజలు నిర్వహించారు. ముందుగా వీరికి ఆలయ ఏఈఓ మధు, పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం అధికారులు శేష వస్త్రాలతో సత్కరించగా, వేద పండితులు రవిశంకర అవధాని వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోదర్ - సిఐ దస్తగిరి బాబు ఎస్సై చిన్న పీరయ్య పల్లె నిద్రా కార్యక్రమం.

**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ జూలై 26:** మండల పరిధిలోని గోవిందపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం
ఆళ్లగడ్డ డిఎస్పి- శిరివెళ్ళ సిఐ, ఎస్ఐ మరియు పోలీస్ సిబ్బందితో కలిసి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి ప్రమోద్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఫ్యాక్షనిజం వలన సంభవించే ప్రమాదాల గురించి మరియు ప్రాణ నష్టం, కుటుంబాల వినాశనం వంటి విషయాలపై అవగాహన కలిగించారు. ఫ్యాక్షన్ కలహాలకు దూరంగా ఉండాలని శాంతియుత జీవనం కొనసాగించాలని సూచించారు. గ్రామంలో ఉన్న రౌడీ షీటర్లకు మళ్లీ నేర కార్యకలాపాల్లో పాల్గొంటే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.





# ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.

## సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫీ.



పి. మహమ్మద్ రఫీ,సామాజిక కార్యకర్త ,డోన్

**ఆంధ్ర ప్రగతి డోన్ జూలై 26:** ప్రపంచంలో జీవించే సమస్థ ప్రాణులు ఈ ప్రకృతి ఒడిలో జీవిస్తున్నాయి. మన ప్రకృతిని పరిరక్షించడానికి, ప్రజలకు అవగాహన పెంచడానికి, ప్రకృతిని కాపాడటానికి ప్రతి ఏడాది జూలై 28 వ తేదిన ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని జరుపుకుంటారు. అయితే ఈ ప్రపంచంలో ఉన్న సహజ వనరులు క్షీణించడానికి జనాభా పెరుగుదల ఓ ప్రధాన కారణం. భూమిపై ఉన్న పరిమిత వనరుల సమతుల్యతను కాపాడుకోవడానికి వాటిని సమర్ధవంతంగా ఉపయోగించాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి పేర్కొన్నారు.మన తరువాతి తరాల వారికి ప్రకృతిని అందించడం కోసం సహజ వనరులను ఆదా చేయడం, వనరుల ప్రాముఖ్యతను తెలియజేయడం ప్రపంచవ్యాప్తంగా ప్రజలలో అవగాహన పెంచడం చాలా ముఖ్యమని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.ప్రకృతిని పరిరక్షించడం కొరకు కాలుష్యం, ప్లాస్టిక్‌లు, రసాయనాలు వాడటం తగ్గించాలి. ఆహార వృథాను అరికట్టడం, నీటి వృథాను అరికట్టడం, పని లేనప్పుడు లైట్లు, ఫ్యాన్లు, ఎయిర్ కండిషనర్‌లను ఆపేయాలి. చెట్లను నరికి వేయడం మానేయాలి. కొత్త మొక్కలను నాటాలి. కాలుష్యాని పెంచే వాహనాలను తగ్గించాలి. ప్రకృతికి హాని కలిగించే ఎటువంటి పనులు చేయకుండా ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత వహించాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

# దూదేకుల/నూర్ బాష్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయం పై హర్షం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 26:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 27వ క్యాబినెట్ మీటింగ్ లో నూర్ భాషా/దూదేకుల వారికి ప్రత్యేకంగా ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై నంద్యాల దూదేకుల సంఘం పట్టణ అధ్యక్షుడు కంకర సేక్షావలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ బాబన్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన క్యాబినెట్ సమావేశంలో దూదేకుల వారికి ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుపై నిర్ణయం జరగడం చాలా సంతోషదగ్గ విషయమని, మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ మంత్రి అయిన వెంటనే తన శాఖ సమీక్షలో అప్పట్లోనే ముఖ్యమంత్రి కి దూదేకుల వారికి ఫెడరేషన్ కాకుండా బీసీ కులాలకు అనుబంధం కాకుండా ప్రత్యేకంగా ఫైనాన్స్ కార్పొరేషన్ ఉంటే బాగుంటుందని ఆ విషయమై దూదేకుల కుల పెద్దలు తనకు అన్ని విధాలుగా వివరించారని తెలియజేశారని, దానినే నేడు క్యాబినెట్లో ఆమోదించ ఆమోదింప చేయడం చాలా సంతోషకరమైన విషయమని ముఖ్యమంత్రి కి మైనార్టీ శాఖ మంత్రివర్యులకు రాష్ట్ర దూదేకుల ప్రజానీకం రుణపడి ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి దస్తగిరి పర్ల,పట్టణ అధ్యక్షుడు శక్షావలి, ప్రధాన కార్యదర్శి ఆదాం సాహెబ్, కోశాధికారి సోమశేఖర్, సెక్రటరీ బాలు, యూత్ అధ్యక్షుడు గబ్బర్ దస్తగిరి, దహిత హుసేని, ఏబీవీపీ మాజీ నాయకుడు చిన్న, డివైఎఫ్ఐ మాజీ నాయకుడు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కోశాధికారి దస్తగిరి పర్ల మాట్లాడుతూ దూదేకుల సంఘం రాష్ట్ర నాయకులు పలుమార్లు రాష్ట్ర సచివాలయంలో అధికారుల దృష్టికి మైనార్టీ శాఖ మాత్యులు ఫారుక్ దృష్టికి దూదేకుల కులస్తుల సమస్యల గురించి అలాగే ప్రత్యేక ఆర్థిక కార్పొరేషన్ గురించి పలుమార్లు విన్నవించగా మైనార్టీ శాఖ మాత్యులు క్యాబినెట్లో ఈ అంశాన్ని చేర్చడంతో గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఆమోదించడము చాలా సంతోషకరమని సమస్త దూదేకుల ప్రజానీకం ముఖ్యమంత్రి కి మంత్రివర్యులకు రాష్ట్రవ్యాప్తంగా ఆనందంతో హర్షం వ్యక్తం జేస్తున్నారని అన్నారు

# కార్గిల్ విజయ్ దివస్ ను ఘనంగా నిర్వహించిన మాజీ సైనికులు.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 26:** మే నెల 1999 సంవత్సరంలో పాకిస్థానీలు జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర సరిహద్దులో గల భారతదేశ భూభాగంలోని ద్రాస్, బటాలిక్, కార్గిల్ సెక్టార్లలో అక్రమంగా ప్రవేశించడంపై ఆపరేషన్ విజయ్ పేరుతో దాదాపుగా 4000 పైబడి పాకిస్తానీ సైనికులను హతమార్చి, ఆక్రమణకు గురైన భూభాగాన్ని కైవసం చేసుకోవడంలో 527 మంది సైనికులు వీర మరణం పొందారు. 1300 పైబడి గాయాలపాలయ్యారు. ఈ విజయాన్ని జూలై 26న అధికారికంగా ప్రకటించిన సందర్భంగా ప్రతియేట కార్గిల్ విజయ్ దివస్ ను నిర్వహిస్తారని మాజీ సైనికుడు, హిందీ టీచర్ కె. సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలో నంద్యాల మాజీ సైనికుల సంఘం ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ ర్యాలీ శ్రీనివాసనగర్ కూడలి నుండి గాంధీ చౌక్ కూడలి వరకు నిర్వహించినట్లు, ఆనాడు విజయానికి కారకులై వీరమరణం పొందిన సైనికులకు నివాళులర్పించినట్లు సంఘ అధ్యక్షులు రంగనాయకులు తెలిపారు. ర్యాలీని ఉద్దేశించి మాజీ సైనికుడు కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ తమ వంతు బాధ్యతగా భారతీయ సైన్యంలో తమ పిల్లల్ని పంపించి దేశ రక్షణ పై పాటుపడేలా చూడాలని కోరారు. అంతేకాకుండా ప్రజలు తమ పిల్లలు కేవలం ఇంజనీర్, డాక్టర్ కావాలని కోరుకోవడంలో తప్పులేదు. కానీ భారతదేశ ప్రజల మాన ప్రాణాలు దేశ సరిహద్దులను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా ఉంది. కావున తమ పిల్లలను భారత దేశ సైన్యంలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా,

# “మానవ మరియు బాలల అక్రమ రవాణా”పై ప్రత్యేక డ్రైవ్





**కర్నూలు జులై 27ఆంధ్ర ప్రగతి :**
ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా, “మానవ మరియు బాలల అక్రమ రవాణా”పై ప్రత్యేక డ్రైవ్‌ను రైల్వే పోలీస్ విభాగం **(RPF) , Just Righs for Children team** చైల్డ్ హెల్ప్ లైన్ -1098 కలిసి నిర్వహించారు.ఈ డ్రైవ్‌లో భాగంగా కర్నూలు సిటి రైల్వే స్టేషన్ నుండి డోన్ రైల్వే స్టేషన్ వరకు యశ్వంత పూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ నుండి బెంగళూరు కి వెళ్లే రైలు లో తనిఖీలు (ట్రైన్ నెం. 57144 ) ట్రైన్ మార్గంలో ప్రయాణిస్తున్న సమయంలో 18 సంవత్సరాల లోపు ఉన్న 06 మంది బాలురు వారి ఆధార్ కార్డులు తనిఖీ చేయగా, సరియైన సమాచారం ఇవ్వకుండా వారు లిలిబెంగళూరు వెళ్లి పనులు చేసుకుంటాము అని చెప్పారు. దాంతో 6 మంది బాలుర గురించి కర్నూలు బాలల సంక్షేమ సమితికి సమాచారం అందించి ఆ పిల్లలను **%CWC%** వారి ముందు హాజరు పరిచగా బాలల సంక్షేమ సమితి వారు పిల్లలు మరియు వారి తల్లిదండ్రులకి మరియు సంరక్షకులకు కౌన్సిలింగ్ ఇచ్చి, అనంతరం బాలల సంక్షేమ సమితి కమిటీ వారు ఆ బాలురను వారి స్వస్థలాలు ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం మరియు గుజరాత్ రాష్ట్రం కావున ఆ బాలల సంక్షేమ సమితి వారికి బదిలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైల్వే సిఐ రామ్ మోహన్, ఏఎస్ఐ రమేశ్ రెడ్డి, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ కోఆర్డినేటర్ మౌనిక, ఏరియా కోఆర్డినేటర్ ముని స్వామి మరియు చైల్డ్ హెల్ప్ లైన్ -1098 సిబ్బంది సుంకన్న గారు పాల్గొన్నారు.

# నేడుగిరిజనుల ఆత్మీయ ముఖ్య నేతల సమావేశం.

## ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 26:**



రాష్ట్రంలో ఉన్న గిరిజన సంఘ నాయకులతో, మేధావులతో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.శనివారం నంద్యాల జిపిఎస్ కార్యాలయం నుండి ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు కావస్తున్న గిరిజన బ్రతుకులు ఏం మాత్రం మారలేదని అన్నారు మన దేశ సంస్కృతిని, నాగరికతను నేటికీ కాపాడుకుంటూ ఆ మహోన్నత సాంప్రదాయాల ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటుతున్న ఏకైక జాతి గిరిజన జాతి అన్నారు. గిరిజన హక్కులను కాపాడుకునేందుకు, మన జాతి మనుగడ పెంచేందుకు, అందరం ఏకమై సంకటితం కావడానికి మేధావులతో అభిప్రాయ సేకరణ, భవిష్యత్ కార్యాచరణ కొరకై దిశా నిర్దేశ గురించి చర్చించుకొనుటకు రేపు ఆదివారం ఉదయం 10:30 గంటలకు నంద్యాల పట్టణంలో ఉన్న హోటల్ సూరజ్ గ్రాండ్ నందు గిరిజన సంఘ ముఖ్య నేతలతో మేధావులతో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నామని అందుకు ప్రతి ఒక్క గిరిజనుడు హాజరై ఈ సమావేశం విజయవంతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలో ఉన్న మేధావులు, ముఖ్య నేతలు వివిధ సంఘ నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు.
రేపు జరగబోయే ఆత్మీయ సమావేశానికి వందలాదిమంది వచ్చి జయప్రదం చేయాలని జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ గిరిజనులకు పిలుపునిచ్చారు.

# మైనర్లు వాహనంతో పట్టుబడితే చర్యలు.



**కర్నూలు జులై 27ఆంధ్ర ప్రగతి :**
మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడితే వాహనం ఇచ్చిన వారికి, తల్లిదండ్రులపై చర్యలుంటాయని కర్నూల్ ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ తెలిపారు . కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో కర్నూల్ నగరంలో లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే మైనర్లపై చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రాజ్ విహార్ సెంటర్ లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిం చారు.లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతున్న మైనర్ల ను పట్టుకున్నట్టు తెలిపారు. 15 మంది మైనర్ వాహనాలను కర్నూల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చి హెచ్చరించిన ట్టు తెలిపారు. మైనర్లు పట్టుబడితే తక్షణమే కర్నూల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తామని, మార్పు రాకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం లైసెన్స్ లే కుండా బండి నడపబోమని మైనర్లచేత ప్రతిజ్ఞ చే యించారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నిబంధనల వీడియో షోలు మరియు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు మైనర్లకు చూపించారు.మొదటిసారిగా కౌన్సిలింగ్ చేసి ,రెండవసారి పట్టు బడితే జరిమానాలు విధించనున్నామని ట్రాఫిక్ సిఐ మనసురుద్దీన్ తెలిపారు.

# కూటమి పాలనపై ప్రజల్లో సంతృప్తి

## వైకాపా హయాంలో భయంతో బతికారు

## మంత్రి కొల్లు రవీంద్ర



విజయవాడ,**జులై 27ఆంధ్ర ప్రగతి :**
రాష్ట్రంలో జరుగుతున్న సుపరిపాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ప్రజలు కూటమి పాలన పట్ల ఆనందంగా ఉన్నారని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించే ప్రభుత్వం వచ్చిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వైకాపా హయాంలో ప్రజలు బాగా విసిగిపోయారని, ఏదైనా సమస్య చెప్పుకోవాలంటే భయపడే పరిస్థితి ఉండేదని తెలిపారు. మరోసారి వైకాపాకు అధికారం ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా లేరని చెప్పారు. పెనమలూరు నియోజకవర్గంలోని కంకిపాడులో శనివారం ఆయన పర్యటించారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజల స్పందన ఎలా ఉందని ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమించి, నిధులు సమకూర్చి రాష్ట్రాన్ని అభివృద్ధివైపు తీసుకెళ్తున్నారన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులను రహదారుల అభివృద్ధికి వినియోగించినట్లు- పేర్కొన్నారు. సుమారు 90 శాతం రహదారులను పూర్తి చేసినట్లు- వెల్లడించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి నాయకులు, కార్యకర్తలు ఇప్పటినుంచే సన్నద్ధం కావాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను విస్తృతస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షుడు కొండ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న హోంమంత్రి అనిత



తిరుమల,**జులై 27ఆంధ్ర ప్రగతి :** తిరుమల వేంకటేశ్వరుడిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో ఎపి హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత , సినీనటి నిరోషా, ఆస్ట్రేలియా కౌన్సిల్ జనరల్ శిలాయ్ జాకి, ప్రభుత్వ విప్ శ్రీధర్‌లు కుటు-ంబ సభ్యులతో కలసి స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి శ్రీవారి శేష వస్త్రంతో సత్కరించారు.

# 30న నిసార్ రాకెట్ ప్రయోగం

## అమెరికాతో సంయుక్తంగా తయారీ

## క్రయోజనిక్ ఇంజన్ సాంకేతికతలో భారత్ విజయం

బెంగలూరు**జులై 27ఆంధ్ర ప్రగతి ::** భారత్, అమెరికా కలిసి సంయుక్తంగా తయారు చేసిన 'ఎర్త్ ఇమేజింగ్ శాటిలైట్ అయిన సింథటిక్ ఎపర్చర్ రాడార్ శాటిలైట్ ప్రయోగానికి సిద్ధంగా ఉంది. ఇది ఒక సాంకేతిక అద్భుతం, గేమ్ ఛేంజర్‌గా మారుతుందని చెబుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు నుంచి ప్రాణాలను కాపాడేందుకు ఈ శాటిలైట్ ఉపయోగపడుతుంది. 1.3 బిలియన్ డాలర్ల పైగా ఖర్చుతో భారత్, అమెరికాలు కలిసి ఈ శాటిలైట్‌ని రూపొందించాయి. భారత్ లోని శ్రీహరికోట లాంచింగ్ సెంటర్ నుంచి ఈ ఉపగ్రహ ప్రయోగం జరుగుతుంది. భారతీయ రాకెట్ ద్వారా నిసార్‌ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు. ఒకప్పుడు, 90లలో అమెరికన్లు ఈ రాకెట్ అభివృద్ధిని దెబ్బతీయాలని చూశారు, ఇప్పుడు అదే రాకెట్ ద్వారా నిసార్ అంతరిక్షంలోకి ప్రవేశపెట్టబడుతుంది. జూలై 30న ఈ రాకెట్ శ్రీహరికోట నుంచి లాంచ్ చేయబడుతుంది.ఇస్రో చెబుతున్న దాని ప్రకారం.. నిసార్ ఉపగ్రహం 2392 కిలోల బరువు ఉంటుంది. 12 రోజుల వ్యవధిలో ఇది మొత్తం భూమిని అన్ని వాతావరణాలు, పగలు, రాత్రుల్ని స్కాన్ చేసి డేటా ఇస్తుంది. నిసార్ భూమి ఉపరితలంపై మార్పులను, మంచు పలకల కదలికలు, వృక్ష సంపద మార్పులు చేర్పులను గుర్తించగలదు. దీనిని జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ మార్క్ 2 రాకెట్ ఉపయోగించి ప్రయోగిస్తారు. ఇది దేశీయంగా అభివృద్ధి చేసిన క్రయోజనిక్ ఇంజన్‌తో పనిచేసే రాకెట్. 90లలో ఈ సాంకేతికత భారత్‌కు రష్యా నుంచి అందకుండా అమెరికా అడ్డుకుంది. ఎక్కువ బరువు ఉండే, ఎర్త్ సింక్రోనస్ ఆర్బిట్‌లో ఉపగ్రహాలను ప్రవేశపెట్టడానికి భారీ రాకెట్లు- అవసరం అవుతాయి. ఇది క్రయోజనిక్ టెక్నాలజీ ఉపయోగించుకుంటుంది. భారత్ సొంతగా తన క్రయోజనిక్ టెక్నాలజీని అభివృద్ధి చేసుకునేందుకు 20 ఏళ్లు కష్టపడింది. అమెరికా తిరస్కణలు భారత్‌ని మరింత సమర్థంగా పనిచేసేలా చేసింది. ఈ టెక్నాలజీ పొందకుండా భారత్‌పై ఆంక్షలు, ఒత్తిడిని కూడా ప్రయోగించింది. భారత శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడి ఈ టెక్నాలజీని అభివృద్ధి చేశారు.

# ఇంగ్లాండ్ 669 ఆలౌట్..



## భారత్‌పై 311 రన్స్ ఆధిక్యం!

ఇంగ్లండ్ వర్సెస్ భారత్ మధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో ఇంగ్లండ్ జట్టు భారీ స్కోరుతో చెలరేగింది. తొలి ఇన్నింగ్స్‌లో కంగారు జట్టు 669 పరుగులకు ఆలౌటైంది. నాలుగో రోజు శనివారం ఆటను 544/7తో ప్రారంభించిన ఇంగ్లాండ్... మిగతా మూడు వికెట్లతో మరో 125 పరుగులు జత చేసి ఆఖరికి 311 పరుగుల ఆధిక్యం సాధించింది. ఓవర్‌నైట్ స్కోరులో 77 పరుగులతో క్రీజులో ఉన్న కెప్టెన్ బెన్ స్టోక్స్ తన అద్భుత ఆటతీరుతో శతకం పూర్తి చేసి, 141 పరుగులు (198 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్స్‌లు) సాధించాడు. బ్రైడన్ కార్స్ 47 పరుగులతో (54 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), లియామ్ డాసన్ 26 పరుగులతో తోడిచ్చారు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ హైలైట్స్‌గా - జో రూట్ 150 పరుగులు (248 బంతుల్లో 14 ఫోర్లు) చేస్తూ మెరిశాడు. ఓపెనర్లు జాక్ క్రాలీ 84 (113 బంతుల్లో 13 ఫోర్లు, 1 సిక్స్), బెన్ డకెట్ 94 (100 బంతుల్లో 13 ఫోర్లు) పరుగులు చేశారు. వన్‌డౌన్ ప్లేయర్ ఓలీ పోప్ 71 (128 బంతుల్లో 7 ఫోర్లు) కూడా కీలకంగా నిలిచాడు. భారత బౌలింగ్ విభాగంలో రవీంద్ర జడేజా నాలుగు వికెట్లు తీసినప్పటికీ, భారీ స్కోర్‌ను అడ్డుకోవలేకపోయాడు. బుమ్రా, వాషింగ్టన్ సుందర్ చెరో రెండు వికెట్లు, అనంతు కాంబోజ్, మహ్మద్ సిరాజ్ చెరో వికెట్ తీశారు. ఇంతలో బెన్ స్టోక్స్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఒకే టెస్టులో ఐదు వికెట్లు (5/72) పడగొట్టి, సెంచరీ (141) చేసిన ఐదో ఆటగాడిగా రికార్డుల్లోకి ఎక్కాడు. టెస్టు క్రికెట్‌లో 42 ఏళ్ల తర్వాత ఈ ఫీట్ సాధించడంతో, అతని ఘనత మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. గతంలో ఈ ఘనతను డెన్నిస్ అట్కిన్సన్ (1955), గ్యారీ సోబర్స్ (1966), ముస్తాక్ మహమ్మద్ (1977), ఇమ్రాన్ ఖాన్ (1983) మాత్రమే నమోదు చేశారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ రెండేసి వికెట్లు తీయగా.. సిరాజ్, బుమ్రా, అన్షుల్ కంబోజ్ తలో వికెట్ పడగొట్టారు.ఇంగ్లండ్ ఆధిక్యం ఇప్పటికే 186 పరుగులు చేరింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయవకాశాలు సన్నగిల్లాయి. డ్రా చేసుకోవడం మినహా భారత జట్టు ముందు మరో ఆప్షన్ లేదు.225/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్‌కు ఓవర్‌నైట్ బ్యాటర్లు ఓలీ పోప్, జోరూట్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. అద్భుతంగా బ్యాటింగ్ చేసిన ఈ జోడీ.. భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంది. ఈ క్రమంలో ఓలీ పోప్ 93 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించగా.. జోరూట్ 99 బంతుల్లో అర్ధశతకాన్ని సాధించాడు. ఈ జోడీని విడదీసేందుకు శుభ్‌మన్ గిల్ చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. దాంతో ఇంగ్లండ్ 332/2 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది.రెండో సెషన్ ఆరంభంలో వాషింగ్టన్ సుందర్‌కు బంతిని అందించిన శుభ్‌మన్ గిల్..ఆశించిన ఫలితాన్ని అందించాడు. ఓలీ పోప్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చిన సుందర్.. నాలుగో వికెట్‌కు నమోదైన 144 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. ఆ వెంటనే డేంజరస్ హ్యారీ బ్రూక్(3)ను స్టంపౌట్ చేశాడు. అప్పటికే 80 ఓవర్లు పూర్తవ్వడంతో భారత్ కొత్త బంతిని తీసుకుంది. బెన్ స్టోక్స్‌తో జత కలిసిన జోరూట్.. తన జోరును కొనసాగించాడు. తనదైన శైలిలో బ్యాటింగ్ చేస్తూ పరుగుల మోత మోగించాడు. అన్షుల్ కంబోజ్ వేసిన 96వ ఓవర్ తొలి బంతిని బౌండరీకి తరలించిన జో రూట్ 178 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరోవైపు స్టోక్స్ కూడా అతనికి అండగా నిలవడంతో ఇంగ్లండ్ 433/4 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లోనూ ఇంగ్లండ్ తన దూకుడు కొనసాగించింది. స్టోక్స్ 97 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో అతనికి క్రాంప్స్ రావడంతో 66 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వెనుదిరిగాడు. క్రీజులోకి జెమీ స్మిత్ రాగా.. జోరూట్ 246 బంతుల్లో 150 పరుగుల మార్క్ అందుకున్నాడు. జోరూట్‌ను జడేజా స్టంపౌట్‌గా పెవిలియన్ చేర్చగా.. స్మిత్‌ను బుమ్రా కీపర్ క్యాచ్‌గా ఔట్ చేశాడు. దాంతో స్టోక్స్ మళ్లీ బ్యాటింగ్‌కు దిగాడు. క్రిస్ వోక్స్‌ను సిరాజ్ ఔట్ చేయగా.. లియామ్ డాసన్‌తో కలిసి స్టోక్స్ ఆచితూచి ఆడాడు. మరో వికెట్ పడకుండా మూడో రోజు ఆటను ముగించాడు.

# జో రూట్ సరికొత్త చరిత్ర



జో రూట్ శుక్రవారం నాల్గో టెస్ట్ మూడవ రోజున, భారత్‌పై 150 పరుగులు సాధించాడు. దీంతో కొత్త చరిత్ర సృష్టించాడు. రూట్ ఈ సమయంలో అనేక రికార్డులను బద్దలు కొట్టాడు. అతను ఇప్పుడు టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా నిలిచాడు. అదే సమయంలో, అతను భారతదేశానికి వ్యతిరేకంగా అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాడిగా కూడా నిలిచాడు. రూట్ ఇంకా టెస్ట్ క్రికెట్‌లో మరిన్ని రికార్డులను బద్దలు కొడతాడు. కానీ భారత దిగ్గజం విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌లో ఒక రికార్డును కలిగి ఉన్నాడు, రూట్ ఎప్పటికీ బద్దలు కొట్టలేడు.రూట్ టెస్ట్ క్రికెట్‌లో బ్యాట్స్‌మెన్‌గా కోహ్లీ కంటే చాలా ముందుకు వెళ్ళాడు. కానీ అతను కెప్టెన్సీలో కోహ్లీ కంటే చాలా వెనుకబడి ఉన్నాడు. కెప్టెన్‌గా కోహ్లీ రూట్ కంటే ఎక్కువ మ్యాచ్‌లు గెలిచాడు. అదే సమయంలో, కెప్టెన్‌గా బ్యాటింగ్‌లో కూడా కోహ్లీ, రూట్ కంటే ముందున్నాడు. రూట్ ఎప్పటికీ బద్దలు కొట్టలేని ఒకే ఒక్క రికార్డు ఇదే. ఎందుకంటే రూట్ ఇప్పుడు ఇంగ్లాండ్ కెప్టెన్సీని వదిలేశాడు. అదే సమయంలో కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు.కోహ్లీ 68 టెస్ట్ మ్యాచ్‌లలో భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు, ఇందులో టీమ్ ఇండియా 40 సార్లు విజయం సాధించింది. కేవలం 17 మ్యాచ్‌లలో మాత్రమే అతను ఓడిపోయాడు, అయితే 11 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. ఈ సమయంలో కోహ్లీ విజయ శాతం దాదాపు 59గా ఉంది.కెప్టెన్‌గా కోహ్లీ బ్యాటింగ్‌లో కూడా అద్భుత ప్రదర్శన కనబరిచాడు. కోహ్లీ కెప్టెన్‌గా టెస్ట్ మ్యాచ్‌లలో దాదాపు 55 సగటుతో 5864 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతను 20 సెంచరీలు , 7 డబుల్ సెంచరీలు సాధించాడు.రూట్ 64 మ్యాచ్‌లలో ఇంగ్లాండ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ సమయంలో అతను కెప్టెన్‌గా 27 మ్యాచ్‌లు గెలిచాడు. అతను 26 మ్యాచ్‌లలో ఓడిపోయాడు. అయితే 11 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. రూట్ కెప్టెన్‌గా దాదాపు 43 శాతం విజయాలను సాధించాడు.కెప్టెన్‌గా రూట్ దాదాపు 47 సగటుతో 5295 పరుగులు చేశాడు. అతను 26 అర్ధ సెంచరీలు, 14 సెంచరీలు సాధించాడు. రూట్ కెప్టెన్‌గా బ్యాటింగ్‌లో కూడా కోహ్లీ కంటే వెనుకబడి ఉన్నాడు.మాజీ కెప్టెన్ జో రూట్ మాస్టర్ క్లాస్ మూడో రోజు హైలైట్, అతను అవుట్ అయ్యే ముందు అద్భుతమైన 150 ప ం ు గ ు ల ు చేశాడు.రూట్ ఇన్నింగ్స్ ఇంగ్లాండ్‌ను భారత స్కోరును దాటడానికి దోవాదవడ్డాంుు, అంతేకాకుండా అతను అనేక దీర్ఘకాల రికార్డులను కూడా బద్దలు కొట్టాడు. అతను 12,000 టెస్ట్ పరుగులు సాధించిన అత్యంత వేగవంతమైన ఇంగ్లీష్ బ్యాట్స్‌మన్ అయ్యాడు, టెస్ట్‌లలో అత్యధికంగా 150ం స్కోర్‌లకు అలిస్టర్ కుక్ రికార్డును కూడా అధిగమించాడు.ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో జరుగుతున్న %×చీణ జం జుచీ+% 4వ టెస్ట్ మ్యాచ్‌లో 3వ రోజు ఇంగ్లాండ్ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది., ఎందుకంటే భారతదేశం తొలి ఇన్నింగ్స్‌లో 358 పరుగులకు ఆధిక్యంలో ఉండగా, ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ 544/7 పరుగులు చేసింది. కెప్టెన్ బెన్ స్టోక్స్ 77 పరుగులతో అజేయంగా, లియామ్ డాసన్ 21 పరుగులతో అజేయంగా ఉన్నారు. 4వ రోజు ఆట ముగిసే సమయానికి ఆతిథ్య జట్టు 186 పరుగుల ఆధిక్యంలో ఉంది.2021 తర్వాత తొలిసారిగా, భారతదేశం ఒక టెస్ట్ ఇన్నింగ్స్‌లో 500 కంటే ఎక్కువ పరుగులు చేయడానికి అనుమతించింది. భారత పేస్ విభాగం ప్రభావాన్ని చూపడంలో విఫలమైంది. జస్ప్రీత్ బుమ్రా ఒక్క వికెట్ మాత్రమే తీయగలిగాడు, అరంగేట్రం చేసిన అన్షుల్ ఒక వికెట్ మాత్రమే పడగొట్టాడు. మహమ్మద్ సిరాజ్ అలసిపోయినట్లు కనిపించి ఒక వికెట్‌తో తన వంతు పాత్ర పోషించాడు. రవీంద్ర జడేజా , వాషింగ్టన్ సుందర్ స్పిన్ ద్వయం చెరో రెండు వికెట్లు పడగొట్టింది.

## ఆసియా కప్ టోర్నీ షెడ్యూల్ వచ్చేసింది

● సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం




ఆసియాలోని క్రికెట్ టీమ్స్ ప్రతిష్టాత్మకంగా తీసుకునే ఆసియా కప్ 2025 తేదీలు ఎట్టకేలకు ఖరారయ్యాయి. ఈ టోర్నీని సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభించేందుకు ఆసియా క్రికెట్ కౌన్సిల్ నిర్ణయించింది. సెప్టెంబరు 9 నుంచి ప్రారంభమై సెప్టెంబర్ 28తో ముగించేందుకు ప్రణాళికలు చేస్తున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) వేదికగా ఈ టోర్నమెంట్ జరుగుతుందని నిర్వాహకులు వెల్లడించారు. దుబాయ్, అబుదాబి నగరాల్లో ఆటగాళ్లకు ఆతిథ్యం ఇవ్వనున్నారు. అయితే ఈ సారి ఆసియా కప్ నిర్వహణ బాధ్యత భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)దే అయినప్పటికీ తటస్థ వేదికల్లో నిర్వహించేందుకు బీసీసీఐ అంగీకారం తెలిపింది. పాకిస్థాన్ దేశంలో రాజకీయంగా, వీసాల పరంగా కొన్ని ఆంక్షలున్న నేపథ్యంలో ఈ టోర్నీని యూఏఈలో నిర్వహించేందుకు రంగం సిద్ధం చేశారు. ఆసియా కప్ టోర్నీలో మొత్తం 8 దేశాల జట్లు పాల్గొంటాయి. వాటిలో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, యూఏఈ, హాంకాంగ్, ఒమన్ జట్లు ఈ టోర్నీలో తలపడనున్నాయి. ఇందులోని మ్యాచ్‌లన్నీ టీ-20 ఫార్మాట్‌లో జరుగుతాయి. భారత్‌కు చిరకాల ప్రత్యర్థి అయిన పాకిస్థాన్ ఒకే గ్రూపులో ఉండే అవకాశం ఉంది. ఒకవేళ ఒకే గ్రూప్‌లో ఉంటే లీగ్ దశలో ఒక మ్యాచ్.. సూపర్-4లో మరోసారి ఇరుజట్లు తలపడే అవకాశం ఉంది. మరోవైపు ఇరు జట్లు ఫైనల్‌కు అర్హత సాధించవచ్చు.

## 42 ఏళ్ల తర్వాత మాంచెస్టర్‌లో

# టీమిండియా చెత్త రికార్డ్



క్రికెట్‌లో రికార్డులు సృష్టించడం, తిరగరాయడం సహజం. అయితే కొన్ని రికార్డులు మాత్రం ఏ జట్టు కూడా కోరుకోదు. ప్రస్తుతం మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో ఇంగ్లాండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్టు మ్యాచ్‌లో భారత్ అలాంటి ఓ అనవసరమైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఈ టెస్టులో భారత ఓపెనర్లు సాయి సుదర్శన్, యశస్వి జైస్వాల్ ఇద్దరూ సున్నా పరుగులకే ఔట్ అయ్యి, 42 సంవత్సరాల క్రితం నమోదైన ఓ చెత్త రికార్డును సమం చేశారు.భారత టెస్టు క్రికెట్ చరిత్రలో ఇలా ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్లిద్దరూ ఒక్క పరుగు కూడా చేయకుండా ఔటవడం ఇది రెండోసారి మాత్రమే. చివరిసారిగా 1983లో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టులో సునీల్ గవాస్కర్, కృత్తి వెంకట్రాఘవన్ సున్నా పరుగులకే వెనుదిరిగారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఏ టెస్టు మ్యాచ్‌లోనూ ఇలాంటి దుస్థితి భారత్‌కు ఎదురు కాలేదు. కానీ, మాంచెస్టర్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో యువ ఓపెనర్లు సాయి సుదర్శన్ (0), యశస్వి జైస్వాల్ (0) ఇద్దరూ ఇంగ్లాండ్ పేసర్ క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో కేవలం రెండు బంతుల్లోనే వీరిద్దరిని ఔట్ చేయడం ఈ అరుదైన, అనవసరమైన రికార్డు నమోదైంది.ఆశ్చర్యకరంగా, ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో సాయి సుదర్శన్ 61 పరుగులు, యశస్వి జైస్వాల్ 58 పరుగులు చేసి భారత జట్టుకు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. కానీ, రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం పూర్తిగా తడబడ్డారు. మొదటి ఓవర్ చివరి బంతికి జైస్వాల్, ఆ తర్వాతి ఓవర్ మొదటి బంతికి సుదర్శన్ ఔటవడంతో భారత శిబిరంలో ఆందోళన నెలకొంది. చారిత్రాత్మక ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో భారత్‌కు టెస్టుల్లో రికార్డు అంత బాగాలేదు. ఇక్కడ ఇప్పటివరకు భారత్ ఒక్క టెస్టు మ్యాచ్ కూడా గెలవలేదు. నాలుగు మ్యాచ్‌ల్లో ఓడిపోయి, ఐదు మ్యాచ్‌లను డ్రా చేసుకుంది. ఈ నేపథ్యం, కీలకమైన సిరీస్‌లో భారత్ 1-2తో వెనుకబడి ఉండటం, రెండో ఇన్నింగ్స్‌లో సున్నా పరుగులకే రెండు వికెట్లు కోల్పోవడం భారత జట్టుపై మరింత ఒత్తిడిని పెంచింది.ప్రస్తుతం సిరీస్‌లో వెనుకబడిన భారత్, ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌ను సమం చేయాలనే లక్ష్యంతో ఉంది. అయితే, ఓపెనర్ల ఘోర వైఫల్యం జట్టుకు ఆశించిన ఆరంభాన్ని ఇవ్వలేకపోయింది. మిగిలిన బ్యాట్స్‌మెన్‌లు ఎలా రాణిస్తారో, భారత్ ఈ ఒత్తిడిని తట్టుకుని నిలబడుతుందో లేదో చూడాలి. ఈ అనవసర రికార్డు భారత్ టెస్టు చరిత్రలో ఒక మరపురాని క్షణంగా నిలిచిపోతుంది.

# 37 బంతుల్లో సెంచరీ..

## టిమ్ డేవిడ్ సునామీ

ఆస్ట్రేలియా, విండీస్ మధ్య జరుగుతున్న %ు%20 సిరీస్‌లో మూడో మ్యాచ్‌లో అద్భుతవిజయం సాధించింది ఆసీస్. టిమ డేవిడ్ రికార్డుస్థాయిలో కొట్టిన సెంచరీ ఇన్నింగ్స్‌కే హైలైట్. 37 బంతుల్లోనే సెంచరీ చేసిన సెయింట్ కిట్స్‌లో మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో విజయాన్ని అందించాడు. కేవలం 37 బంతుల్లోనే 11 సిక్సర్లు బాది తన తొలి టీ20 సెంచరీని నమోదు చేశాడు డేవిడ్. వెస్టిండీస్ 4 వికెట్ల నష్టానికి 214 పరుగులు చేసినప్పటికీ ఆస్ట్రేలియా ఇంకా 23 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించి ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 3-0 ఆధిక్యాన్ని సంపాదించింది.పవర్‌ప్లేలో మూడు వికెట్లు కోల్పోయిన తర్వాత ఒత్తిడిలో ఉన్న ఆసిస్‌కు టిమ్ డేవిండ్ అండగా నిలబడ్డాడు. 5వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి సునామీ సృష్టించ్చా. డేవిడ్ -ఓవెన్ (16 బంతుల్లో 36 పరుగులు) ఐదో వికెట్‌కు 128 పరుగులు జోడించి 17వ ఓవర్‌లోనే లక్ష్యాన్ని చేరుకుంది. డేవిడ్ సెంచరీ విండీస్ కెప్టెన్ షాయ్ హెూప్ తొలి %ు%20 అంతర్జాతీయ సెంచరీని కమ్మేసింది. క్రిస్ గేల్ తర్వాత మూడు ఫార్మాట్లలో సెంచరీ చేసిన రెండో ఆటగాడు అయ్యాడు. జోష్ ఇంగ్లిస్ (43 బంతులు) ఆస్ట్రేలియా తరపున గతంలో చేసిన వేగవంతమైన %ు%20 సెంచరీని ఆరు బంతుల తేడాతో బద్దలు కొట్టాడు డేవిడ్. రొమారియో షెపర్డ్ (2-39) బౌలింగ్‌లో బంతిని ఫైన్ లెగ్ వద్ద ఫ్లిక్‌చేసి తొలి సెంచరీ చేశాడు. డేవిడ్ స్పిన్నర్ గుడాకేష్ మోతీ వేసిన ఓ ఓవర్‌లో 28 పరుగులు రాబట్టాడు. అందులో నాలుగు సిక్స్‌లు కొట్టాడు. అక్కడి నుంచి పూనకం వచ్చినట్టు ఆడాడు. అకేల్ జెరోమ్ హెూసేన్‌ను మిడ్‌వికెట్‌పై కొట్టిన భారీ సిక్స్ ఇన్నింగ్స్‌కే హైలైట్. ముందు బ్యాటింగ్ చేసిన విండీస్ జట్టు కెప్టెన్ హెూప్ కూడా ఈ మ్యాచ్‌లో సెంచరీ చేశాడు. కానీ డేవిడ్ సెంచరీతో అది పక్కకుపోయింది.57 బంతుల్లో 102 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. మూడు ఫార్మాట్లలో సెంచరీలు చేసిన ఐదుగురు బ్యాట్స్‌మెన్‌లను ఆస్ట్రేలియా కలిగి ఉంది - షేన్ వాట్సన్, గ్లెన్ మాక్స్‌వెల్, డేవిడ్ వార్నర్, జోష్ ఇంగ్లిస్, బెత్ మూనీ ఈ ఘనత సాధించారు. ఈ సిరీస్‌లో హెూప్, బ్రాండన్ కింగ్ వరుసగా రెండో అర్ధ సెంచరీలు నమోదు చేశారు. విండీస్ కెప్టెన్ 26 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు. 19వ ఓవర్‌లో బెన్ డ్వార్షుయిస్ బౌలింగ్‌లో హెూప్ సింగిల్ తీసి తొలి %ు%20 అంతర్జాతీయ సెంచరీని పూర్తి చేశాడు. కానీ నాథన్ ఎల్లిస్ (1-37) తన చివరి రెండు ఓవర్లలో 16 పరుగులు మాత్రమే ఇచ్చాడు. అంతే కాకుండా రోవ్‌మన్ పావెల్ వికెట్‌ను కూడా తీసుకున్నాడు. దీంతో వెస్టిండీస్‌ను ఆస్ట్రేలియా ఆఖరి ఓవర్లలలో కట్టడి చేయగిగలిగింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా జట్టులో మాక్స్వెల్ వరుసగా రెండో మ్యాచ్ కు ఓపెనర్ గా వచ్చాడు. తొలి ఓవర్‌లోనే అరంగేట్ర ఆటగాడు జెడియా బ్లేడ్స్ వేసిన బౌలింగ్‌లో 16 పరుగులు రాబట్టారు. మొదట్లో బాగానే ఆడిన తర్వాత ఆసీస్ బ్యాటింగ్ లయతప్పింది. దీంతో వారు పీకల్లోతు కష్టాల్లో పడ్డారు.



## పవన్ కల్యాణ్‌తో నాకు ఎలాంటి విభేదాలు లేవు..

# కుదిరితే మరో సినిమా చేస్తా: క్రిష్ జాగర్లమూడి



పవర్‌స్టార్ పవన్ హీరోగా వచ్చిన తాజా చిత్రం 'హరిహర వీరమల్లు'. ఈ నెల 24 ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి ఆదరణ దక్కించుకుంది. డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఈ మూవీ మొదలు కాగా, ఆయన మధ్యలో ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడంతో జ్యోతికృష్ణ చిత్రాన్ని పూర్తి చేశారు. గత ఐదేళ్లుగా వివిధ కారణాల వల్ల వాయిదాలు పడుతూ వచ్చిన ఈ మూవీ ఎట్టకేలకి విడుదలైంది. అయితే, తాజాగా క్రిష్ ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ తాను ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడానికి గల కారణాలు త్వరలోనే తెలుస్తాయని అన్నారు.

ఈ ప్రాజెక్ట్ నుంచి మధ్యలో వెళ్లిపోవడానికి సంబంధించిన అసలు కారణాలు త్వరలోనే అందరికీ తెలుస్తాయి అంటూ క్రిష్ క్లారిటీ ఇచ్చినట్టు సమాచారం. తనకు పవన్ తో ఎలాంటి విభేదాలు లేవని, మా మధ్య క్రియేటివ్ డిఫరెన్స్‌లు కూడా లేవంటూ ఆయన స్పష్టం చేసినట్టు మీడియా సంస్థ పేర్కొంది. తాను ఓపెన్‌గా ఉన్నానని, భవిష్యత్తులో పవన్ తో మళ్లీ సినిమా చేయడానికి సిద్ధంగా ఉన్నాను అని కూడా వ్యాఖ్యానించినట్టు సమాచారం.

ఇక, 'హరిహర వీరమల్లు' విడుదలకు ముందు కూడా క్రిష్ సోషల్ మీడియా వేదికగా పవన్, ఏఎం రత్నంపై ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. ఈ చిత్రం పూర్తవ్వడానికి పవన్ కల్యాణ్ గారు, అలాగే నిర్మాత ఏఎం రత్నం గారు ప్రధాన కారణాలు అని పేర్కొంటూ ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పోస్ట్ చేశారు.

అటు, చిత్ర ప్రమోషన్స్ సమయంలో పవన్.. క్రిష్‌పై పలుమార్లు ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. ఈ స్క్రిప్ట్ వినగానే ఇది సాధారణ కథ కాదని అర్థమైంది. కృష్ణా తీరంలో దొరికిన కోహినూర్ వజ్రం హైదరాబాద్ సుల్తానుల దగ్గరికి ఎలా వచ్చింది.. ఆ తర్వాత దాని ప్రయాణం ఎలా సాగింది అన్న నేపథ్యంలో జరిగే కథ ఇది. క్రిష్ మంచి కాన్సెప్ట్‌తో నా దగ్గరకు వచ్చారు. అందుకు ఆయన్ని అభినందించి తీరాలి అని మెచ్చుకున్నారు.

# అద్భుతమైన డాన్స్ నెంబర్ తో షూటింగ్ పూర్తి



మెగాస్టార్ చిరంజీవి సోషియో ఫాంటసీ విజువల్ వండర్ 'విశ్వంభర' తో అలరించబోతున్నారు. అద్భుతమైన టీజర్, చార్ట్‌బస్టర్ ఫస్ట్ సింగిల్‌తో ఈ చిత్రం ఇప్పటికే దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ప్రతిష్టాత్మక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో విశ్వంభర ప్రత్యేక పుస్తకం లాంచ్ చేశారు. వశిష్ట దర్శకత్వంలో యువి క్రియేషన్స్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్‌లు విశ్వంభరను ఎపిక్ స్కేల్‌లో నిర్మిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి, మౌని రాయ్ పై చిత్రీకరించిన అద్భుతమైన డ్యాన్స్ నంబర్‌తో విశ్వంభర షూటింగ్ గ్రాండ్‌గా పూర్తయ్యింది. ఈ చిత్రం మొత్తం స్కోర్‌ను ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి కంపోజ్ చేస్తున్నారు. మాస్-అప్పీల్ ట్రాక్‌లతో అలరించే భీమ్స్ సిసిరోలియో ఈ హై-ఎనర్జీ డ్యాన్స్ నంబర్‌ను కంపోజ్ చేశారు. శ్యామ్ కాసర్ల రాసిన ఈ పాట అభిమానులకు ఒక ట్రీట్ గా ఉండబోతోంది. పుష్ప, పుష్ప 2 చిత్రాలలో బ్లాక్ బస్టర్ పాటలకు కొరియోగ్రఫీ చేసిన గణేష్ ఆచార్య ఈ పాటకు డ్యాన్స్ కోరియోగ్రఫీ సమకూర్చారు. 100 మంది డ్యాన్సర్స్‌తో ఈ సాంగ్‌ను గ్రాండ్‌గా తెరకెక్కించారు. చిరంజీవి డ్యాన్స్ ఫ్లోర్‌లోతనదైన శైలి స్టెప్పులతో అదరగొట్టారు. మంచి డ్యాన్సర్ అయిన మౌని రాయ్ తనదైన స్పార్క్‌ని జతచేశారు. గ్రాండ్ స్కేల్ లో ఉన్న ఈ పాట విజువల్ వండర్‌గా ఉండబోతోంది. ఈ చిత్రంలో త్రిష కృష్ణన్ హీరోయిన్ గా నటిస్తుండగా, ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్ ముఖ్యమైన పాత్రల్లో కనిపిస్తున్నారు.




# కింగ్‌డమ్ సెన్సార్ పూర్తి

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'కింగ్‌డమ్'. మిస్టర్ బచ్చన్ ఫేమ్ భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తోంది. సితార ఎంటర్-టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీ-జర్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసాయి. వరుస పరాజయాల తర్వాత విజయ్ దేవరకొండ నుండి ఒక హిట్ సినిమా రాబోతుందని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. ఈ నెల 31న వరల్డ్ వైడ్ గా థియేటర్స్ లో అడుగుపెడుతోంది కింగ్‌డమ్. ఈ నేపథ్యంలో సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది కింగ్‌డమ్. రొటీన్ రెగ్యులర్ కథ కాకుండా ఒక డిఫ్రెంట్ కథతో వస్తున్న కింగ్‌డమ్ టీమ్ ను సినిమా వీక్షించిన సెన్సార్ సభ్యులు అభినందిచారు. ముఖ్యంగా హీరో విజయ్ దేవరకొండ నటన పట్ల సెన్సార్ సభ్యుల సూపర్బ్ రెస్పాన్స్ వచ్చిందట. అయితే సినిమాలో కాస్త వైలెన్స్ ఎక్కువగా ఉందని, అలాగే లిప్ లాక్స్ వంటివి ఉండడంతో సెన్సార్ టీమ్ నుండి యూఎ సర్టిఫికెట్ ను జారీ చేసారు. అలాగే కొన్ని డబుల్ మీనింగ్ డైలాగ్స్ ను మ్యూట్ చేశారట. మరోవైపు కింగ్‌డమ్ -ట్రైలర్ మరికొన్ని కొన్ని గంటల్లో రిలీజ్ కాబోతుంది. -ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను తిరుపతిలో గ్రాండ్ గా నిర్వహించబోతున్నారు.

## రాజా సాబ్ కి కలిసొచ్చే నిధి క్రేజ్..!



ప్రస్తుతం వెండితెర మీద సందడి చేస్తున్న హరి హర వీరమల్లు సినిమాతో నిధి మళ్లీ టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. నాలుగేళ్ల క్రితం చేసిన సినిమా ఎప్పుడో తన పోర్షన్ పూర్తైనా కూడా రిలీజ్ టైం లో నిధి ఆ సినిమాకు అందించిన కోపరేషన్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందుకే వీరమల్లు రిలీజ్ ఈవెంట్ లో పవన్ కళ్యాణ్ కూడా నిధి గురించి చాలా బాగా మాట్లాడారు. ఆమె సింగిల్ హ్యాండ్ గా ప్రమోట్ చేసింది ఆమెను చూసి నేను కూడా ప్రమోషన్స్ లోకి దిగా అన్నారు. సినిమా పట్ల నిధికి ఉన్న కమిట్మెంట్ చూసి అందరు సూపర్ అనేస్తున్నారు. ఐతే వీరమల్లు సినిమాతో నిధి మంచి పాపులారిటీ సంపాధించింది. ఇది రాబోతున్న ప్రభాస్ రాజా సాబ్ కి కచ్చితంగా కలిసి వచ్చే అంశమే. ప్రభాస్ రాజా సాబ్ లో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ ఇద్దరు హీరోయిన్స్ గా నటిస్తున్నారు. నిధి అగర్వాల్ వీరమల్లు తో టాలీవుడ్ లో మంచి క్రేజ్ సంపాధించింది. అమ్మడి కెరీర్ లోకి ఒకసారి తొంగి చూస్తే మిస్టర్ మజ్ను, సవ్యసాచి సినిమాలు చేసినా క్రేజ్ రాలేదు. ఆ సినిమాల ఫలితాలు నిరాశపరిచాయి. ఐతే పూరీ జగన్నాథ్ తో చేసిన ఇస్మార్ట్ శంకర్ తో కమర్షియల్ సక్సెస్ అందుకుంది నిధి అగర్వాల్. ఆ సినిమా ఇచ్చిన బూస్టింగ్ తో వరుస సినిమాలు చేస్తుంది అనుకుంటే గల్లా అశోక్ తో హీరో సినిమా చేసి ఆ తర్వాత కోలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. అక్కడ మంచి పాపులారిటీ తెచ్చుకున్నా ఎందుకో మళ్లీ అమ్మడికి ఛాన్సులు రాలేదు. ఐతే వీరమల్లు సినిమాపై చాలా హోప్స్ పెట్టుకున్న నిధి కరెక్ట్ టైం లో మంచి ప్రమోషన్ సపోర్ట్ చేసింది. పవర్ స్టార్ ఫ్యాన్స్ అయితే నిధి అగర్వాల్ ని బాగా ఎంకరేజ్ చేస్తున్నారు. ఐతే వీరమల్లుకి చేసినట్టుగానే నిధి అగర్వాల్ రాజా సాబ్ కి డ్యూటీ చేస్తే మాత్రం తప్పకుండా అమ్మడికి మరింత క్రేజ్ వస్తుంది. ప్రభాస్ రాజా సాబ్ సినిమాను మారుతి డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ సినిమా ఈ ఇయర్ డిసెంబర్ లో రిలీజ్ లాక్ చేశారు. థమన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమా టీజర్ తోనే సంథింగ్ స్పెషల్ అనిపించారు. మరి రాజా సాబ్ నిధి క్రేజ్ కొనసాగించేలా చేస్తుందా లేదా అన్నది చూడాలి. వీరమల్లు క్రేజ్ తోనే నిధికి ఒకటి రెండు ఆఫర్లు వచ్చే ఊపు కనబడుతుంది. ఇక రాజా సాబ్ కూడా వస్తే కచ్చితంగా టాలీవుడ్ లో మళ్లీ నిధి హవా మొదలయ్యే ఛాన్స్ ఉంది.

## ఖైదీ-2 తరవాత తలైవాతో మరో మూవీ


### లోకేశ్ కనగరాజ్ మరో ప్రాజెక్ట్‌కు సిద్ధం



తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కూలీ. రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో అగ్ర నటులైన నాగార్జున, ఆమిర్ ఖాన్, సత్యరాజ్, ఉపేంద్ర, షౌబిన్ షబీర్, శృతి హాసన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గోన్న లోకేష్ తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్‌ల గురించి స్పందించాడు. కూలీ' చిత్రాన్ని చూసిన తర్వాత రజనీకాంత్ సార్ తనతో కలిసి మరో సినిమా చేయాలని కోరారని లోకేష్ కనగరాజ్ తెలిపారు. అయితే, ఈ కొత్త ప్రాజెక్ట్ 'కూలీ 2' కాదని లోకేష్ స్పష్టం చేశారు. 'కూలీ సినిమాకు సరైన ప్రారంభం మరియు ముగింపు ఉన్నాయి కాబట్టి, అది 'కూలీ 2' అయ్యే అవకాశం లేదు' అని ఆయన పేర్కొన్నారు. దీనిబట్టి, రజనీకాంత్, లోకేష్ కాంబినేషన్‌లో రాబోయే తదుపరి చిత్రం పూర్తిగా కొత్త కథాంశంతో ఉంటుందని తెలుస్తోంది. అయితే ఈ ప్రాజెక్ట్ ఖైదీ 2 తర్వాత ఉంటుందని లోకేష్ వెల్లడించాడు.

## పవన్ సార్ నన్ను నమ్మారు

నటి శృతిహాజన్ ఆసక్తికర కామెంట్స్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా తనకంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంది శృతి హాసన్. అనతి కాలంలోనే భాషతో సంబంధం లేకుండా దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. ప్రజంట్ తెలుగు, తమిళ, హింది, ఇంగ్లీష్ ఇండస్ట్రీల‌లో తనదైనా మార్క్ క్రియేట్ చేసుకుంటుంది. అయితే ఇండస్ట్రీ ఏదైనప్పటికి నటీ-మణుల తొలి సినిమాలు ఆశించిన విజయాన్ని అందుకోలేకపోతే, వారిపై తక్షణమే విమర్శలు మొదలవుతాయి. 'ఐరన్ లెగ్' అనే అనుచితమైన లేబుల్ వేసి, సినిమా ఫలితం వారిపై మోపడం సాధారణమైంది. కానీ హీరోల విషయంలో మాత్రం దాని గురించి అంతగా పట్టించుకోరు. నటీ-మణుల పట్ల ఈ వివక్షత శ్రుతి హాసన్ కూడా కెరీర్ ప్రారంభంలోనే ఎదుర్కొందట.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి, తన బిగినింగ్ జర్నీ గురించి మాట్లాడుతూ.. గత ఫలితాల్ని పక్కనపెట్టి, నాపై నమ్మకంతో 'గబ్బర్ సింగ్'లో అవకాశం ఇచ్చిన పవన్ కళ్యాణ్ గారికి, హరీష్ శంకర్ గారికి కృతజ్ఞతలు. నన్ను వారు నమ్మి మంచి అవకాశం ఇచ్చారు. అదృష్టవంతురాలు లేదా దురదృష్టవంతురాలు అని పిలవడం నాకు ఇష్టం ఉండదు. నేను నా పనిని ప్రేమిస్తున్నాను. నటన పట్ల నా అభిరుచి నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చింది. బాక్సాఫీస్ వద్ద '3' మూవీ పెద్దగా ఆడకపోయినా, 'కొలవెరి డి' పాట మాత్రం ఘన విజయాన్ని సాధించింది. నేటి ఓటీటీ, పాన్ ఇండియా టెండ్‌లో ఆ సినిమా విడుదలై ఉంటే, అది పెద్ద హిట్ అయ్యేదని నమ్ముతున్నాను' అని అన్నారు. అలాగే శ్రుతి హాసన్ రజనీకాంత్ హీరోగా నటిస్తున్న 'కూలీ' సినిమాలో ప్రీతి అనే పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే ఇందులో భాగంగా ఈ మూవీ గురించి కూడా మాట్లాడుతూ.. 'ఒక మ్యూజిక్ వీడియో పనిలో ఉన్నప్పుడు, దర్శకుడు లోకేష్ కనగరాజ్ కథ చెప్పగా, వెంటనే స్క్రిప్ట్ నచ్చి ఒప్పుకున్నాను. ఈ సినిమాలో సీనియర్ నటు-డు సత్యరాజ్ కుమార్తెగా నటిస్తున్నాను. ఇది నా కెరీర్‌లో చాలా ప్రత్యేకమైన పాత్ర' అని చెప్పారు.

## ఎస్ఎస్ఎంబీ 29 ఆడియో పనులు

### ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్

గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి కాంపౌండ్ నుంచి వస్తోన్న ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 . మహేశ్ బాబు హీరోగా తెరకెక్కుతున్న ఈమూవీ షూటింగ్ దశలో ఉంది. బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. జక్కన్న ఇంట్లో ఎంఎం కీరవాణి మూవీ ఆడియో ఆల్బమ్ కంపోజింగ్ మొదలుపెట్టాడట. ప్రస్తుతం రాజమౌళి ఫామ్‌హౌస్‌లో ఎస్ఎస్ఎంబీ 29 ఆడియో ఆల్బమ్ పనులు కొనసాగుతున్నాయని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్ చల్ చేస్తోంది. అంతేకాదు మ్యూజిక్ ఆల్బమ్ మేకింగ్‌లో జక్కన్న కూడా భాగం కాబోతున్నాడని టాక్. మరోవైపు సుమారు 100 మంది స్టంట్‌మెన్లు భారీ యాక్షన్ సీక్వెన్స్ కోసం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో రిహార్సల్స్ సెషన్‌లో పాల్గొంటు-న్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ థ్రిల్లింగ్ సీక్వెన్స్‌ను టాంజానియాలో సాగే మేజర్ షెడ్యూల్‌లో షూట్ చేసేందుకు జక్కన్న టీ-ం రెడీగా ఉన్నట్టు- ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. మొత్తానికి జక్కన్న టీ-ం క్రేజీ అప్‌డేట్‌తో మహేశ్ బాబు ఫాలోవర్లు, అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. మహేశ్‌బాబు ఈ సినిమా కోసం ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ -టె-యిల్ లుక్‌లోకి మారిపోయి అందరిలో జోష్ నింపుతున్నాడు. యాక్షన్ డ్రామా నేపథ్యంలో ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు.

